APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | బుధవారం | 18 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 190 | పేజీలు : 12 | వెల : 5/-




ఎవరి సాయం అక్కర్లేదు 2లో

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

96765 49223

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ



- సిఎం సంతకానికే దిక్కలేకపోతే ఎలా
- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు.. ప్రభుత్వానికి జీరో వాల్యూ
- గవర్నర్ తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు
- అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు

హైదరాబాద్, నీలగిరివార్త : తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది? తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు

మిగతా 2వ పేజీలో...

## ఉద్యోగుల పీఆర్సీ అమలు ఏదీ

- పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు
- ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్
- అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్

2లో



## రైతుబంధు విడుదల చేయాలి

- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్
- రైతుల దరఖాస్తులతో అసెంబ్లీకి ఎమ్మెల్యే
- అభ్యంతరం చెప్పిన అసెంబ్లీ భద్రత సిబ్బంది
- అసెంబ్లీ గేటు వద్ద బిజెపి ఎమ్మెల్యేల నిరసన

2లో

# మరో కుంభకోణం!




- హ్యామ్ రోడ్ల పేరుతో 18వేల కోట్ల స్కాం
- కమీషన్ల కోసం 10 శాతం మొబిలైజేషన్ చెల్లింపు
- కాంగ్రెస్ ఎన్నికల ఖర్చు కోసం రేవంత్ సన్నాహాలు
- మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపణలు

హైదరాబాద్, నీలగిరివార్త : తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అసెంబ్లీలో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా మాజీమంత్రి హరీష్‌రావు రాష్ట్రంలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట సుమారు రూ.18 వేల కోట్ల స్కాం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారని.. ఇప్పుడు 10 శాతం మొబిలైజేషన్ ఇస్తున్నారని హరీష్‌రావు మండిపడ్డారు. ఈ రకంగా రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణం జరుగుతోంది. హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌లో రూ.12 వేల కోట్లు, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో రూ.6వేల కోట్లు కలిపి భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి వద్దు అని

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్‌లో రగులుతున్న ఎక్స్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

- పార్టీ చిచ్చు పెడుతున్నది బిఆర్ఎస్
- ఎమ్మెల్యే సంజయ్ అంటూ వ్యాఖ్యలు
- తనతో కలిసి పనిచేయాలనడానికి ఆయనెవరు?
- ఇంతకు ఆయన ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి
- నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ బంధాన్ని తెంపే కుట్ర
- తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయే
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన ఆరోపణలు



జగిత్యాల, నీలగిరివార్త : తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపించేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్‌లో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో

మిగతా 2వ పేజీలో...



## సీఎం రేవంత్‌కూ డ్రగ్ టెస్ట్!

- తాను తీసుకొస్తానన్న టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్
- సభ్యులు అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దామని వెల్లడి
- కెసిఆర్‌ను తీసుకు రావాలని బీఆర్ఎస్‌కు నేతలకు సవాల్
- మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం

హైదరాబాద్, నీలగిరివార్త : అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్‌చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు

మిగతా 2వ పేజీలో...



## దత్తత తీసుకున్నా.. 3 నెలలు సెలవు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

2లో

## రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశం

2లో

# లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- అందరి కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలు నిండాలి
- ఈ ఏడాది అందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని విశ్వాసం
- రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్ష
- గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపు





హైదరాబాద్, నీలగిరివార్త : తెలంగాణ లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. గవర్నర్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆహుతులను స్వయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసిన విశిష్ట అతిథులకు, ఆహ్వానితులకు, లోక్ భవన్ పరివార్ సభ్యులకు, కళాకారులకు పేరు పేరునా హృదయపూర్వక నమస్కారములు అని అన్నారు. మీ అందరికీ శ్రీ 'పరాభవ' నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీ కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అరవై ఏళ్ల కాలచక్రంలో 'పరాభవ' 40వ సంవత్సరం.. పరాభవ అంటే మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి, విజయానికి పునాది వేసేదని అర్థం. ఈ సంవత్సరం మనందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని నా విశ్వాసం

మిగతా 2వ పేజీలో...

## కళ్లల్లో కారం చల్లి కోటి దోపిడీ

- కూకట్‌పల్లిలో దారుణమైన ఘటన
- వివరాల ఆధారంగా రంగంలోకి పోలీసులు
- నిందితులను గుర్తించిన ఖాకీలు
- ముగ్గురి నిందితులు అరెస్ట్

2లో

## అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

- కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి
- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

2లో

# ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నీలగిరివార్త : కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని

మిగతా 2వ పేజీలో...



## యువతకు కొత్త కోర్సులు

- యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు
- విజన్ - 2047 లక్ష్యంగా కార్యాచరణ
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

2లో

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2లో

# రాష్ట్రంలో ఇక ప్రకృతి వ్యవ'సాయం'

- 61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ ప్రారంభం
- రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం
- ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- 20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'
- 22న నర్మెట్టలో సిఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, నీలగిరివార్త : జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక చేసిన రంగరెడ్డి జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక 'ఫార్మర్ కిట్లను' అందజేసి రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకం వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు వాతావరణం కలుషితం అవుతున్న తరుణంలో, మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులే రైతులకు, సమాజానికి క్షేమకరమని నొక్కి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి, ఒక్కో క్లస్టర్ నుండి 125 మంది చొప్పున మొత్తం 61,125 మంది రైతులను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. వీరికి అవగాహనతో పాటుగా ఫార్మర్ కిట్లను అందజేశారు. 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'రైతు మహోత్సవ' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. 50కి పైగా స్టాల్స్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటుందని అన్నారు. 22న ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో...

# కళ్లల్లో కారం చల్లి కోటి దోపిడీ

## కూకట్‌పల్లిలో దారుణమైన ఘటన.. ముగ్గురి నిందితులు అరెస్ట్

**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో భారీ దోపిడీ కలకలం రేపింది. సోమవారం రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో స్కూటీపై డబ్బులు తరలిస్తున్న ఇద్దరిపై దుండగులు దాడి చేసి కోటి నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన కూకట్‌పల్లి పిలర్ నెంబర్ 825 సమీపంలో, ఏసీపీ కార్యాలయం పక్కనే జరగడం మరింత సంచలనంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం మహ్మద్ ఖుస్రూ (42), మహ్మద్ అజీముద్దీన్ (38) అనే వ్యక్తులు స్కూటీపై కోటి రూపాయల నగదును తరలిస్తున్నారు. వీరు బహదూర్‌పురాకు చెందిన ఏసీ మెకానిక్స్. అనుమానం రాకుండా ఉండేందుకు గోల్డ్ డ్రాప్ కార్టన్ బాక్స్‌లో కోటి రూపాయలను పెట్టుకుని బైక్‌పై తరలించే ప్రయత్నం చేశారు. కూకట్‌పల్లి పిల్లర్ నెంబర్ 825 వద్ద ఏజెంట్లు డబ్బు కలెక్ట్ చేసుకున్నారు. అయితే వీరిని ముందుగానే గమనించిన దుండగులు మూడు బైక్‌లపై ఫాలో అయ్యారు. డబ్బు కలెక్ట్ చేసుకుని కేవలం 100 మీటర్ల దూరం ప్రయాణించగానే.. నలుగురు దుండగులు స్కూటీపై వెళ్తున్న వారిపై కారం పొడి చల్లి దాడి చేశారు. దీంతో బాధితులు కింద పడిపోగా.. వెంటనే నగదు ఉన్న బాక్స్‌ను తీసుకుని దుండగులు పరారయ్యారు. ఈ ఘటనలో ఉపయోగించిన బైక్‌లు ప్యాషన్ ప్లస్, ఎఫ్‌జెడ్ మోడల్స్‌గా పోలీసులు గుర్తించారు.

### ముగ్గురు అరెస్ట్

ఈ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.77 లక్షల రికవరీ చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చేపట్టారు. సీసీటీవీ కెమెరా దృశ్యాల ఆధారంగా రూ.1 కోటితో పరారైన నలుగురు దుండగుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశారు. మరొకరి కోసం గాలిస్తున్నారు.

# ఎవరి సాయం అక్కర్లేదు!

## మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక



**వాషింగ్టన్ :** హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోక పోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

## కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి.. 400 మంది మృత్యువాత



**కాబూల్ :** అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటు చేసు కుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది. పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు.

# రాష్ట్రంలో ఇక ప్రకృతి వ్యవ'సాయం'

మొదటిపేజీ తరువాయి..

చేతుల మీదుగా యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక ఆదాయాన్ని గడించాలని మంత్రి ఆకాంక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమంలో లక్ష్యానికి మించి 110శాతం నమోదు చేసి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచి కేంద్ర ప్రభుత్వం ద్వారా 422.64 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకం పొందడంలో కీలక పాత్ర పోషించిన వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు జిల్లా వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా మంత్రి భినందించారు ప్రకృతి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# 20న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్‌మేళా

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 20 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, మరియు ఏదైనీ డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.16,383 నుండి రూ.19,769 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు. 8247656356 ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో నేరుగా హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# మరోమారు భగ్గుమన్న పసిడి ధర

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో దిగుతూ..పెరిగితే వేలల్లో పెరగడం గమనార్హం. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమ-యంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే రూ.1200ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.1100ల మేర పెరిగి రూ.1,45,400కు చేరుకుంది. నగరంలో వెండి ధర రూ.4 వేల మేర పెరిగింది. కిలో వెండి ప్రస్తుతం రూ.2.8 లక్షలు పలుకుతోంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,820గా ఉంది. ఢిల్లీలో రూ.1,58,770 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,58,620గా ఉంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :**
జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో



కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్‌అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు

- యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు
- విజన్ - 2047 లక్ష్యంగా కార్యాచరణ
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస్' అనే అంశంపై మంగళవారం టి-సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు తమ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివరించారు. అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించామన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ( అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రొగ్రావ్మ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికీ మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్ అండ్ ప్రయివేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని బాలకిష్టారెడ్డి వివరించారు.

# ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

- పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు
- ఉద్యోగులను పట్టించుకోని సర్కార్
- అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్



**హైదరాబాద్ :**
తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని సభ దృష్టికి తీసుకె ళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవ డానికి డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురు చూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60లక్షల రూపాయల వరకు బెని ఫిట్స్ రావాల్సిన ఇన్స్పెక్టర్లు, హెడ్‌మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు.

# రైతుబంధు నిధులు విడుదల చేయాలి


- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్
- రైతుల దరఖాస్తులతో అసెంబ్లీకి ఎమ్మెల్యే
- అభ్యంతరం చెప్పిన అసెంబ్లీ భద్రత సిబ్బంది
- అసెంబ్లీ గేటు వద్ద బిజెపి ఎమ్మెల్యేల నిరసన



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. పేపర్ కట్టలు లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా వాదించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు, పోలీసు-భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భద్రతా సిబ్బంది పేపర్ బండిల్స్‌ను తీసుకొని బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి అనుమతించారు. అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు నిర-సనకు దిగారు. కాగా.. రైతు సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే పా-యల్ శంకర్ నిరసనకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈనెల 7 నుంచి 15వ తేదీ వరకు ఆదిలాబాద్ కేంద్రంగా బీజేపీ ఎమ్మెల్యే పర్యటించారు. రైతుల నుంచి పంటల బీమాకి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలకు తగిన న్యాయం జరగాలంటే బీమా పథకం అమలు అవసరమని బీజేపీ ఎమ్మెల్యే పట్టుబ ట్టారు. వెంటనే రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో ఏర్పాటు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది.

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది.

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ

మొదటిపేజీ తరువాయి..

నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకుంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

# మరో కుంభకోణం!

మొదటిపేజీ తరువాయి..

గొడవ పెట్టారు. ఇప్పుడు అదే ప్రభుత్వం 10 శాతం మొబిలైజేషన్ ఇస్తోంది. ఇందులో కమిషన్లు తీసుకుని ఎన్నికల ఖర్చు కోసం పంపబోతున్నారు. ఈ వ్యవహారం పెద్ద స్థాయి స్కాం గా మారే ప్రమాదం ఉంది' అని ఆరోపించారు.ఈ టెండర్లకు సీఓటీ అనుమతి కూడా అవసరం లేకుండా, డిపార్ట్‌మెంట్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 34 టెండర్ ప్యాకేజీలలో ఇప్పటికే 24 టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల మధ్య కుమ్మక్కుతో 20 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు టెండర్లు వేయించారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజల డబ్బును కాపాడాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో రగులుతున్న ఎక్స్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు.

# సీఎం రేవంత్‌కూ డ్రగ్ టెస్ట్!

మొదటిపేజీ తరువాయి..

చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. 'మీరు మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ-ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు.

# లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

అని గవర్నర్ శుక్లా ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్రం మరియు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, మరింత నిబద్ధతతో, సేవాభావంతో మన లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. ఉగాది అంటేనే కొత్త శకం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితంలోని కష్ట సుఖాల కలయికను సూచిస్తుంది. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ కళకళలాడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

మొదటిపేజీ తరువాయి..

బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త

మన కోసం మన వార్త




## హంసిని, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో ముందస్తు ఉగాది పర్వదిన వేడుకలు

- సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసిన పాఠశాల

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ హంసిని మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో మంగళవారం ముందస్తు ఉగాది పండుగను విద్యార్థులు ఘనంగా జరువుకున్నారు. ఇందులో భాగంగా రెండు స్కూళ్లను పిల్లలు పువ్వులు, ఆకులతో అందంగా అలంకరించారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చి పిల్లలు, టీచర్లు కలిసి పచ్చడిని తయారు చేసి స్కూల్ లోని అందరికి పంచి సంతోషంగా పండగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరెస్పాండెంట్ నరాల సంతోష్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భీమన్నను దర్శించుకున్న మంత్రి ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర మంత్రి, ధర్మపురి శాసనసభ్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మంత్రికి ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈఓ జి. శ్రావణ్ కుమార్ మంత్రి కి స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఏఎస్పీ చంద్రయ్య, వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్, ఎమ్మార్వో జయంత్, ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ఎడ్ల శివసాయి, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, జూనియర్ అసిస్టెంట్ నరాల రాజు ఆలయ ఉద్యోగులు మరియు వేద పండితులు పాల్గొన్నారు.



## ఏ.సి.పి.కి శుభాకాంక్షలు తెలిపిన జి.ఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నూతన ఏ.సి.పి.గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ ను కలిసిన మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ. బెల్లంపల్లి నూతన ఏ సి.పి.గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ ను కలిసిన రాధాకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ కార్యకలాపాలు, మందమర్రి ఏరియాలోని శాంతిభద్రతల పరిరక్షణ మరియు పోలీస్ విభాగంతో ఉన్న అనుబంధం పై ఈ సందర్భంగా ఇరువురు చర్చించారు. సంస్థ భద్రత విషయంలో మరియు స్థానిక సమస్యల పరిష్కారంలో పోలీసు యంత్రాంగం అందిస్తున్న సహకారానికి జి.ఎం ధన్యవాదాలు తెలిపారు.



# మూడో ప్రపంచ యుద్ధం తెచ్చేందుకు ట్రంప్ కుట్రలు

- యుద్ధాన్ని వెంటనే నిలిపి ప్రపంచ శాంతిని కాపాడాలి.
- యుద్ధానికి వ్యతిరేకంగా పెరిగిన ధరలకు నిరసనగా సీపీఐ ధర్నాలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రపంచ దేశాలను తన గుప్పిట్లో ఉంచేందుకు అమెరికా అధ్యక్షులు డోనల్డ్ ట్రంప్ మూడో ప్రపంచ యుద్ధానికి కుట్రలు చేస్తున్నాడని యుద్ధాన్ని వెంటనే నిలిపి వేసి ప్రపంచ శాంతిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరికా యుద్ధంతో పాటు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి రాఘవా ప్లాజా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయిల్ సంస్థలను తన వశం చేసుకునేందుకు ట్రంప్ యుద్ధానికి తెరలేపాడని అన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ స్వార్థంతో చేసే స్వార్థపూరిత ఆలోచనలను ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు. నేడు జరుగుతున్న యుద్ధంలో లక్షలాది మంది మరణిస్తున్నారని ఎంతో మంచి చిన్నారులు మరణించడమే కాకుండా క్షతగాత్రులుగా, వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు నిరసన తెలపాల్సిన అవసరముందన్నారు. యుద్ధంపై మన దేశ ప్రధాని మోదీ నోరు మెదపకనే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. తక్షణమే మోదీ నోరు విప్పి ప్రపంచశాంతిని కాపాడాలన్నారు. దేశ వ్యాప్తంగా సీపీఐ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేటలో యుద్ధానికి వ్యతిరేకంగా పెంచిన ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు రేగటి లింగయ్య, ఎండి పాషా, పొదిల వెంకటమ్మ, దేశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య, అయితగాని కామేష్, రెడీమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# "వారపు వడ్డీ" విషవలయం నుండి సామాన్యులకు విముక్తి

- వడ్డీ ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతీరోజు సూర్యుడు ఉదయించడం లోకానికి వెలుగును పంచడానికే కావచ్చు.. కానీ అప్పులు చేసిన పేదవారికి మాత్రం మరొక రోజు వడ్డీ పెరిగింది అనే భయం కోసమే. ఆపద సమయంలో చేబదులు అడిగితే, "మేమున్నాం" అని కొండంత అండగా కనిపించే వడ్డీ వ్యాపారులు, తీరా సమయం గడిచేకొద్దీ నోరు తెరిచిన బకాసురుల్లా మారి పోతున్నారు. సామాన్యుడికి ఉన్న అత్యవసరాన్ని, అతడు ఇంకెక్కడికీ వెళ్లలేడనే నిస్సహాయతను ఒక 'అలుసుగా' తీసుకుని, వారి రెక్కల కష్టాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుంటున్నారు. ఒక సామాన్య ఆటో డ్రైవర్.. ప్రతీ రోజు రాత్రి, పగలు తేడాలేకుండా ఎండనక, వాననక కష్టపడితే వచ్చే ఆ నాలుగు వందల రూపాయల కోసమే అతని ఆరాటం. కానీ, ఆ సంపాదన ఇంటికి చేరకముందే రోడు మీద పొంచి ఉంటాడో 'వడ్డీ బకాసురుడు'. "వారం తిరిగింది.. వడ్డీ ఏది?" అంటూ గర్జించే ఆ గొంతు వింటేనే ఆ పేదవాడి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. సహాయం పేరుతో మొదలయ్యే ఈ బంధం, చివరకు ప్రాణాలు తీసే మృత్యుపాశంలా మారుతోంది. ముఖ్యంగా ఈ 'వారపు వడ్డీల' విషవలయం సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటోంది. వారం తిరగకముందే అసలు కంటే ఎక్కువ వడ్డీని గుంజుతూ అమాయక ప్రజల జీవితాలను వీరు చిన్నాభిన్నం చేస్తున్నారు. తాజాగా కామారెడ్డి టౌన్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ ముఠాను పట్టుకోవడం జరిగింది. బ్యాంకుల వద్ద మాటు వేసి, అత్యవసరంగా లోన్లు కావాల్సిన ఆటో డ్రైవర్లు, రైతులు మరియు నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని, అప్పులు ఇస్తామంటూ ఆశ చూపి, ముందస్తుగానే వడ్డీ పేరుతో నగదు వసూలు చేస్తూ ఈ గ్యాంగ్ వంచనలకు పాల్పడుతోంది. కేవలం కామారెడ్డిలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని వెస్ట్ గోదావరి, రాజమండ్రి వంటి ప్రాంతాల్లోనూ వేళ్లూనుకున్న ఈ ముఠా నుండి వందలాది ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, వేలిముద్రల పత్రాలు మరియు బంగారాన్ని అంతేకాకుండా వారు ఉపయోగిస్తున్న ఒక నంబర్ ప్లేట్ లేని ఒక వాహనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా సత్తి సాయిరామ్, తలారి రాజు వంటి నిందితులు బాధితులను వారం వారం అసలుతో సహా కట్టాలని బెదిరిస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్రమంలో పోలీసులు పకడ్బందీగా దాడి చేసి వారిని కటకటాల్లోకి నెట్టారు. అయితే, "అన్యాయం ఎంతో కాలం సాగదు" అని నిన్నటి పోలీసుల చర్య నిరూపించింది. బాధితుడు ధైర్యంగా ముందుకు వచ్చి కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుల ఆట కట్టించారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైలు ఊచల వెనక్కి నెట్టడమే కాకుండా, వారి వద్ద బందీలుగా ఉన్న వందలాది ప్రామిసరీ నోట్లు, చెక్కులు, నగదు మరియు బంగారం, వాహనం స్వాధీనం చేసుకున్నారు. చట్టం ఎవరినీ వదలదని పోలీసులు గట్టి హెచ్చరిక జారీ చేశారు. బాధితులు భయపడకుండా పోలీసులను ఆశ్రయిస్తే, ఇలాంటి అరాచక శక్తుల పీడ వదిలించడం సాధ్యమేనని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.




# జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించబడతాయి

- అదనపు కలెక్టర్ మధుమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించ బడతాయని అదనపు కలెక్టర్ మధు మోహన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు. ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగం తో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతుల పై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని, అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జవీమీా పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ లో సీఈఓ చందర్, ఎజూశీ రఘునందన్, ఎజూశీ మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.



# బాలింగ్ గౌతమ్ గౌడ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## - పాల్గొన్న ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్పెట్ లో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెవ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా



పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆదేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ పండుగ లో పాల్గొన్నా తెలంగాణ యువజన సంఘము రాష్ట్రఅధికారప్రతినిధి ఏనుగు సంతోష్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 17**

మునగాల:సూర్యాపేట జిల్లాకేంద్రంలోని భాషనాయక్ తండా ద్వారాకానగర్ కాలనీలో తెలంగాణయువజన సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గసభ్యులు జక్కలి నాగరాజు యాదవ్ గారి ఇంట్లో జరిగిన ఎల్లమ్మ పండగ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు సంతోష్ రెడ్డి పాల్గొన్నారు,ఈసందరర్భంగా అమ్మ వారి దర్శనం అనంతరం తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, బహుజన ప్రజల ఆరాధ్య దైవం ఎల్లమ్మ తెలంగాణ ప్రజలను సుఖ, సంతోషలతో కాపాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘమునాయకులు దుబని లింగన్న, నేనావత్ సాయి, జక్కలి గోపి యాదవ్, తోడుసు సైదులు యాదవ్, మహేష్ యాదవ్, ఉప్పల నరేష్, జడిగల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్విరామంగా కొనసాగుతున్న యోగాభ్యసన












**తాండూరు,మార్చి 18 నీలగిరి వార్త :**

యోగా ద్వారా శరీరానికి శక్తి, మానసిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుందని పతంజలి యోగా సమితి తాండూర్ శాఖ అధ్యక్షులు , శిక్షకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. తాండూర్ నియోజకవర్గంలోని పీఎం శ్రీ పాఠశాలలైన టీజీ గురుకుల బాలికల కళాశాల, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం. 1, బషీరాబాద్ బాలికల ఉన్నత పాఠశాల యందు యోగాభ్యసన కార్యక్రమాలు నిర్విరామంగా పతంజలి యోగాసమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్నయని తెలిపారు, ఇందులో భాగంగా మంగళవారం పతంజలి యోగా సమితి తాండూర్ శాఖ గౌరవాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు ఖాంజాపూర్ సమీపంలోని టీజీ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలను సందర్శించి యోగాభ్యసన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. యోగ సూతన ప్రాచీన భారతీయ జీవన విధానం అని, సుమారు 5000 సంవత్సరాల నుండే యోగ సావీణ్యం పొందిందని , యోగభ్యాసన ద్వారా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని, షుగర్ వ్యాధి, రక్తపోటు లాంటి వ్యాధులను నియంత్రించ ంకోవచ్చని, చిన్నతనం నుండే యోగభ్యాసన సాధన ద్వారా జీవితం సుఖమయంగా, ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని తెలిసారు. అందుకే గౌరవ భారత ప్రధాని నరేంద్రమోడి కృషిసల్పి ఉనో లో జూన్ 21,2014 న ప్రపంచ దేశాల ఆమోదంతో 'అంతర్జాతీయ యోగ దినోత్సనం' ప్రకటింపజేశారని , ప్రతి ఒక్కరు భారత ప్రధానికి ఋణపడి ఉండాలని కొనియాడారు. కావున రాబోవు జూన్ 21 న మన తాండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సహకారంతో అంతర్జాతీయ యోగదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. నేటి మారిన జీవన విధానాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు యోగభ్యసన, సూర్య నమస్కారాలు, ధ్యానం, ప్రాణాయామాలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి "కళ్యాణలక్ష్మి" పేదలకు వరం

### కల్యాణ లక్ష్మి చెక్కుఅందజేసిన ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 16**

మునగాల:ప్రభుత్వంఅమలు చేసున్న కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని కలకోవ గ్రామ ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్అన్నారు,మండలపరిధిలో కలకోవ గ్రామంలోలబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కల్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాల ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈపథకం పేదలకు ఎంతో లాభదాయకంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీనాయకులు గన్నా నరసింహారావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# విశ్వకర్మ యువజన పథకానికి సంబంధించి"

### - " కేంద్ర ప్రభుత్వంనుండి టైలరింగ్ సంబంధించిన మిషన్ మరియు టూల్ కిట్టు అందజేత"

**నడిగూడెం ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 17**

నడిగూడెం:కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి నడిగూడెం మండలం కరివిరాల గ్రామానికి చెందిన కురిపాటి ఉషారాని పోస్టల్ డిపార్ట్మెంట్ చేతుల మీదుగా టైలరింగ్ సంబంధించిన మిషన్ మరియు టూల్ కిట్టు అందుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ కు చెందిన, కావ్య మరియు కరివిరాల గ్రామ టిఆర్ఎస్ సమన్వయకర్త వంగూరు రమేష్ మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమానికి సంబంధించి నడిగూడెం మండల బిజెపి మాజీ ప్రధానకార్యదర్శి మేకల నాగరాజు ఉషారాణి,కి అభినందనలు తెలిపినారు..



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






### - మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లకు సన్మానం
### - దేవరకొండ పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు పలువురికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళలు సామాజిక సేవా రంగాలలో రాణించాలని దేవరకొండ మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు .దేవరకొండ పట్టణంలోని పట్టణ పద్మశాలి మహిళా సంఘం ,పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మంగళ వారం స్థానిక చేనేత సహకార సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శక్తివంతమైన సమాజం నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ఉంటుందని దేవరకొండ పట్టణంలో పద్మశాలి మహిళా సమాజం ఎంతో చైతన్యవంతమైనదని తనతో పాటు మరో ఇద్దరు మహిళలు కౌన్సిలర్ గా ఎన్నిక కావడం ఎంతో శుభసూచకం తెలిపారు . భవిష్యత్తులో సైతం ఇంటిని చెక్కబెడుతూనే సమాజానికి మార్గ నిర్దేశకులుగా మహిళలు రాణించాలని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి కోశాధికారి మాట్లాడుతూ మహిళా దినోత్సవం రెట్టింపు ఉత్సాహంతో పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించామని అత్యధికంగా హాజరైన మహిళలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇదే ఉత్సాహం ప్రోత్సాహం అందిస్తే మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘము ఐక్యత పరచడం కోసం పద్మశాలి సంఘంతో పాటు మహిళా సంఘం ,యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి పద్మశాలీల అభ్యున్నతి కీర్తి చైతన్యం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పున్న శైలజ వెంకటేశ్వర్లను సంఘ స్థలానికి మరియు భవనానికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి, 13వ వార్డు కౌన్సిలర్ పులిజాల భవాని జానీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయురాలు పగిడిమర్రి రాధా రాణి ,పట్టణం పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చేరిపెల్లి జయలక్ష్మి ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ కోశాధికారి సంగిశెట్టి జోత్స్న కార్యదర్శి పగిడిమర్రినాగరాజు కోశాధికారి గాజుల వినయ్ యువజన సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సతీష్ ప్రధాన కార్యదర్శి మాకం సాయి కోశాధికారి శివ లు పాల్గొనగా పట్టణ మహిళా సంఘం వివిధ హోదాలోని మహిళలు మహిళా సంఘం నాయకురాలు నాయకులు హాజరైన ఈ సందర్భంగా వీరిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నందిని సిధారెడ్డికి సీఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,మార్చి17 నీలగిరి వార్త**

ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం-2025 లభించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నందిని సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కరోనా మహమ్మారి కాలంలో మానవాళి ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను అనిమేష కవితా సంపుటిలో హృద్యంగా తెలియజేసిన మానవతావాది సిధారెడ్డి అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో అక్షరాలను ఆయుధాలుగా మలిచి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని వ్యాప్తి చేసిన ఘనత సిధారెడ్డికి దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పలు కవితా సంపుటాలు, రచనలతో ఆధునిక తెలంగాణ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీవేత్తల్లో సిధారెడ్డి ముందువరుసలో ఉన్నారని సీఎం తెలిపారు.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

- గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.



# 20న జరిగే క్రికెట్ టోర్నమెంట్ కి జగదీశ్వర్ గౌడ్ ని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడా రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా, స్థానిక యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యలమంచి ఉదయ్ కిరణ్ , నాని, అశోక్, గిరి, రత్నాచారి, నందు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కంపెనీ బస్సు అదుపుతప్పి బోల్తా

- పదిమంది కంపెనీ కార్మికులకు స్వల్ప గాయాలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

లీ ఫార్మా కంపెనీకి వెళ్లే మార్గమధ్యలో మియాపూర్ దాటిన తర్వాత టాటా మోటార్స్ వద్ద అదుపుతప్పి బాచుపల్లి వెళ్లే బస్సు డివైడర్ను ఢీ కొట్టి వ్యతిరేక దిశలో బోల్తా కొట్టింది ఒక కార్మికునికి తల మీద బలమైన గాయం కాగా మిగతా పదిమందికి స్వల్ప గాయాలు అయినాయని తెలిపినారు. సమాచారం అందిన కొద్ది సేపటికే మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బాచుపల్లి నుండి మియాపూర్ వెళ్లే వాహనాలకు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు నియంత్రించారు.



# ప్రైవేట్ కంపెనీ బస్సు అదుపుతప్పి బోల్తా

- పదిమంది కంపెనీ కార్మికులకు స్వల్ప గాయాలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

లీ ఫార్మా కంపెనీకి వెళ్లే మార్గమధ్యలో మియాపూర్ దాటిన తర్వాత టాటా మోటార్స్ వద్ద అదుపుతప్పి బాచుపల్లి వెళ్లే బస్సు డివైడర్ను ఢీ కొట్టి వ్యతిరేక దిశలో బోల్తా కొట్టింది ఒక కార్మికునికి తల మీద బలమైన గాయం కాగా మిగతా పదిమందికి స్వల్ప గాయాలు అయినాయని తెలిపినారు. సమాచారం అందిన కొద్ది సేపటికే మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బాచుపల్లి నుండి మియాపూర్ వెళ్లే వాహనాలకు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు నియంత్రించారు.



# ఎల్లకొండ గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో అనురాధ

- గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగాకష్టపడి పనిచేస్తాం
- ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామాన్ని సందర్శించిన మండల ఎంపీడీవో అనురాధ పలు అంశాలపై సర్పంచితో చర్చించడం జరిగిందని గ్రామ సర్పంచ్ అన్నారు 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేశామని గ్రామ సర్పంచ్ తెలిపారు ఆయన మాట్లాడుతూ. పదో వార్డు ఎస్సీ కాలనీలో అండర్ డ్రైనేజీని పూర్తి చేసామన్నారు పార్వతి పరమేశ్వరుల గుట్టపైన మోరి ఎంతో ఇబ్బందిగా ఉండే దానిపైనే సిసి బెడ్ తో స్లాబ్ వేశామని పేర్కొన్నారు. గ్రామంలో అక్కడక్కడ మిగిలిపోయిన మ్యానువల్స్ వర్క్ పూర్తి చేసామని చెప్పారు. గ్రామంలో ఉన్న మూడు వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ వేయించడం . క్లీన్ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పట్ల అవగాహన సదస్సై ఆరా తీయడం జరిగిందని పేర్కొన్నారు ఎల్లకొండ గ్రామంలో. త్రాగునీటి సమస్య లేకుండా రెండు బోర్లు వేయించడం జరిగిందని గ్రామంలో ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచే విధంగా గ్రామంలో ట్రాక్టర్ ను పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఎన్ ఆర్ ఈజీఎస్ పది లక్షల నిధులతో డ్వాక్రా మహిళ భవనాన్ని పనిచేస్తున్నామని తెలిపారు. సిసి రోడ్లకు



పది లక్షల నిధులతో త్వరలో వేయించడం జరుగుతుందని అన్నారు. ఎల్లకొండ పార్వతి పరమేశ్వరుల ఆలయ కమిటీ చైర్మన్ గురించి పూర్తి వివరాలను ఉగాది పండగ తర్వాత తెలియజేస్తామని గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ అన్నారు.

# ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో లింగంపల్లి గ్రామంలో .సిసి రోడ్లు

- ఎన్ ఆర్ ఈ జి ఎస్ 20 లక్షల నిధులతో
- సీసీ రోడ్లను ప్రారంభించిన లింగంపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్
- ఉప సర్పంచ్. గంగ్యాడ. ప్రవీణ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పెట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో గ్రామంలో సిసి రోడ్లు వేయించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్ తెలిపారు ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా ప్రతి సంక్షేమ పథకాన్ని ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే దిశగా పని చేస్తామని అన్నారు అదేవిధంగా గ్రామంలో ఎన్ ఆర్ ఈజీఎస్ . నిధులు 20 లక్షలతో 8, 1, 2 ,5, వార్డులలో సిసి రోడ్ల వేయించడం జరుగుతుందని అన్నారు గ్రామంలో ప్రతి వార్డులో సమస్యలు లేకుండా ప్రతి గల్లీకి సిసి రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదే విధంగా త్వరలోనే గ్రామంలో అండర్ డ్రైనేజీ ని కూడా తీసుకొచ్చే విధంగా ఎమ్మెల్యే తో మాట్లాడి పూర్తి చేస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామపం చాయతీ సెక్రటరీ. వెంకట లక్ష్మి, వార్డు మెంబర్లు గౌతమి శంకర్ గౌడ్, కే పాండు, ఎం మల్లమ్మ మానేయ, కే పాండురంగం, పావని భీమయ్య ,జె గోవింద్ రెడ్డి, తలారి పాండురంగం , గ్రామ పెద్దలు నాయకులు, ఎమ్మార్పీఎస్ చిట్టి గిద్ద కిష్టయ్య, ఈ సుధాకర్, కె. ప్రభాకర్, జై కృష్ణారెడ్డి, జి. శ్రీశైలం, ఈ .మహిపాల్, ఎస్. నారాయణ, ఎస్. మాణిక్యం, ఎం. సుధాకర్, ఎస్ బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవితం ఒక వైకుంఠపాళి ఆట...

- పడిపోవడం ఓటమి కాదు. పడిపోయినప్పుడు లేవలేకపోవడమే నిజమైన ఓటమి
- కష్ట పడిన వాడికి కాలం కొంచెం ఆలస్యం చేస్తుంది అంతే,ఫలితం మాత్రం తప్పకుండా ఇస్తుంది.

**నీలగిరి వార్త మార్చి 17 వనపర్తి జిల్లా ప్రతినిధి పి.రంజిత్ కుమార్**

జీవితం నిజంగా ఒక వైకుంఠపాళి ఆట లాంటిదే. ఒక్కసారి పైకి ఎక్కిస్తే మరోసారి కిందికి దింపుతుంది.సంతోషం వచ్చినట్టే బాధ కూడా వస్తుంది.అదే జీవితం మనకు నేర్పే పెద్ద పాఠం.ఈ ఆటలో ఎక్కే మెట్లు ఉంటాయి,పడే పాములు కూడా ఉంటాయి.అదృష్టం కొన్నిసార్లు మనల్ని పైకి తీసుకెళ్తుంది.అదే సమయంలో పరీక్షలు మనల్ని కిందికి లాగుతాయి.కానీ ఆగకుండా ముందుకు సాగేవారే గెలుస్తారు.విజయాలు వచ్చినప్పుడు గర్వపడకూడదు. అవి ఎప్పటికీ మన దగ్గర ఉండవు.ఓటములు వచ్చినప్పుడు నిరాశ పడకూడదు.అవి కూడా శాశ్వతం కావు.ప్రతి మెట్టు మన కష్టానికి ప్రతిఫలం.ప్రతి పాము మన తప్పుల గుర్తు. తప్పుల నుంచి నేర్చుకున్నవాడు మాత్రమే ముందుకు వెళ్తాడు.అదే జీవితం ఇచ్చే నిజమైన జ్ఞానం.కొన్నిసార్లు చిన్న అవకాశం కూడా పెద్ద విజయానికి దారి తీస్తుంది.ఒక మంచి నిర్ణయం మన జీవితాన్ని మార్చేస్తుంది.ఒక తప్పు నిర్ణయం మనల్ని వెనక్కి నెట్టేస్తుంది.అందుకే ఆలోచించి అడుగు వేయాలి.ఈ ఆటలో ఓర్పు చాలా ముఖ్యమైనది.తొందరపడితే పాముకి గురయ్యే అవకాశం ఎక్కువ.శాంతంగా ఆలోచిస్తే మెట్లు కనిపిస్తాయి.ఓర్పే విజయానికి దారి చూపుతుంది.మనతో పాటు ఆడేవారు కూడా చాలా మంది ఉంటారు. కొంతమంది ప్రోత్సహిస్తారు.కొంతమంది అడ్డుకుంటారు.కానీ మన ప్రయాణం మనదే.కొన్నిసార్లు అదృష్టం లేకపోయినా కష్టం మనల్ని పైకి తీసుకెళ్తుంది. కష్టం చేసినవాడు ఎప్పటికీ ఖాళీగా ఉండడు. కాలం కొంచెం ఆలస్యం చేస్తుంది అంతే.ఫలితం మాత్రం తప్పకుండా ఇస్తుంది.వైకుంఠపాళి ఆటలో చివరికి గెలవడం ముఖ్యమైంది. మధ్యలో ఎన్ని సార్లు పడినా పరవాలేదు.మళ్లీ లేచి ముందుకు నడిస్తే చాలు.గెలుపు చివరికి మనదే అవుతుంది.జీవితంలో ప్రతి సంఘటనకు ఒక అర్థం ఉంటుంది.ప్రతి కష్టం మనల్ని బలంగా చేస్తుంది.ప్రతి ఆనందం మనకు ధైర్యం ఇస్తుంది. అన్నీ కలిస్తేనే జీవితం పూర్తవుతుంది.కొన్నిసార్లు మనం అనుకున్నది జరగదు.జరిగేది మనకు మంచిదే అవుతుంది.కాలం తర్వాత చూస్తే అది అర్థమవుతుంది. అప్పుడు జీవితాన్ని ధన్యంగా భావిస్తాం.ఈ ఆటలో సహనం ఉన్నవాడు ఎక్కువ దూరం వెళ్తాడు.ఆలోచన ఉన్నవాడు తప్పులు తక్కువ చేస్తాడు.ధైర్యం ఉన్నవాడు ఎప్పుడూ భయపడడు.అతడే చివరికి విజేత అవుతాడు.పడిపోయినప్పుడు లేవడం నేర్చుకోవాలి.అది జీవితంలో గొప్ప గుణం. పడిపోవడం ఓటమి కాదు. లేవకపోవడమే నిజమైన ఓటమి.ప్రతి రోజు ఒక కొత్త అవకాశం. ప్రతి ఉదయం ఒక కొత్త ప్రారంభం.నిన్నటి తప్పులు మరిచి ముందుకు సాగాలి.అదే విజయానికి మార్గం.చివరికి జీవితం చెప్పే సందేశం ఒక్కటే.పడి లేచి మళ్లీ నడవాలి.మెట్లు వచ్చినా పాములు వచ్చినా భయపడకూడదు. జీవితం అనే వైకుంఠపాళి ఆటను ధైర్యంగా ఆడాలి. బాల్యంలో ఏ టెన్షన్ లేకుండా తిరుగుతుంటే,తీసి స్కూల్ లో వేస్తారు. టెన్షన్ స్టార్ట్ అవుతుంది.స్కూల్ అయిపోయి కాలేజ్ లో ఎంజాయ్ చేద్దాం అనుకుంటే బాధ్యత గుర్తు చేస్తారు.సరే జాబ్ చేస్తూ ఎంజాయ్ చేద్దాం అనుకుంటే డబ్బు మీద ఆశను పుట్టిస్తారు. డబ్బు మోజులో పడి కొట్టుకుపోతుంటే, లాగిపెట్టి ఒకటి పీకి,ఆరోగ్యం జాగ్రత్త అని గుర్తు చేస్తారు.శక్తి లేనప్పుడు మనల్ని చూసు కోవడానికి ఎవరుంటారు అనుకున్నప్పుడు భార్యని చేస్తారు. భార్యా-పిల్లలతో ఎంజాయ్ చేద్దాం అనుకుంటే పిల్లల భవిష్యత్తు అంటారు.పిల్లల భవిష్యత్తు కోసం డబ్బు వెంట పరిగెడితే,ప్రేమని కోల్పోతున్నాం అని గుర్తు చేస్తారు.కానీ ఒకటి కావాలంటే ఒకటి వదులుకోవాలి అని కట్టల కొద్దీ పైసలు కూడబెడ తాడు.హమ్మయ్య అని ఇంటికి తిరిగి వచ్చేసరికి వాడితో ఆడుకోడానికి ఎవరూ ఉండరు,పిల్లలు పెద్దవాళ్ళు అయిపోతారు. పిల్లలకు పెళ్ళి చేసి,కనీసం వాళ్ళ పిల్లలతో అయినా ఆడుకుందాం అనుకుంటే,వాడి పిల్లలు వాళ్ళ భవిష్యత్తు అని ఎక్కడికో ఎగిరిపోతారు. శక్తి మొత్తం క్షీణించి,ఏమీ చేయలేని ముసలి వయసులో జీవితం కళ్ళ ముందు కదలాడుతుంది. తెలియకుండానే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుంటాయ్, అప్పు



డొస్తాడు దేవుడు, ఏడ్చింది చాలు నాయనా! నీ టైం అయిపోయింది వెళ్దాం పదా అని తీసుకెళ్లిపోతాడు మన జీవితమే ఒక వైకుంఠపాళీ పైకి ఎగదోసే నిచ్చెనలు తక్కువ క్రిందికి పడదోసే పాములే ఎక్కువ.ఈ జీవిత చదరంగంలో జీవులం దరినీ పాములు చేసి నడిపేది,నడిపించే జగన్నాటక సూత్రధారి మా చేతిలో లేని వాటికి వగర్చి వెంపర్లాడేలా చేసి మాది కాని ఈ దేహాన్ని మోస్తూ తప్పులు చేస్తూ,తడబడుతూ మనసుకు మంచితనపు ముసుగులు వేస్తూ నయవంచక బ్రతుకునీడ్చుకుంటు ముందుకు సాగే వ్యర్థపు జీవితం ఇది.కొంచం కన్నీరు కొంచం పన్నీరు ఇదే జీవితపు రాకపోకల ఆట.

# కూకట్ పల్లి రామాలయంలో శ్రీరామనవమి ఏర్పాట్ల పై ఎమ్మెల్యే మాధవరం సమీక్షా సమావేశం

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్ పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ ,ఎలక్ట్రికల్ శాంతిభద్రతలు అధికారులు పరస్పరం కోఆర్డినేషన్ చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని రాబోయే భక్తులకు మంచినీరు సౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే శాంతిభద్రతల విషయంలో అనుక్షణం కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులు కూడా అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన మార్గంలో వెళ్లాలని కోరారు.దీనికి అనుగుణంగానే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు నిర్మించాలని.. అన్నదానం దగ్గర ఎటువంటి ఇబ్బంది జరగకుండా స్టాల్స్ ఎక్కువ ఏర్పాట్లు చేయాలని సమీక్షలో ఆలయ అధికారులకు సూచించడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ,వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ ,శాంతిభద్రతలు, ట్రాఫిక్, మొదలగు అన్ని విభాగాల అధికారులు మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ ,మాధవరం రోజా దేవి రంగారావు ,మాజీ చైర్మన్



తులసిరావు, సూర్యారావు, ఆనందరావు, అశోక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# రెడ్డి గర్జన ఉగాది పురస్కార అవార్డుకు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఎంపిక

- హైదరాబాదులో ప్రముఖుల చేత ఉగాది పురస్కారాన్ని అందుకున్న చింతలపూడి భాస్కర్ రెడ్డి
- సేవా దృక్పథంతో ఇండస్ట్రియల్ రంగంలో ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి కల్పన- భాస్కర్ రెడ్డికి ఉగాది పురస్కార అవార్డు
- అవార్డు ప్రధానం పట్ల కుటుంబ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషుల హర్షం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా గుండ్లపల్లి మండలంలోని మారుమూల గ్రామంలో జన్మించిన చింతలపూడి భాస్కర్ రెడ్డి ప్రజలకు సేవా దృక్పథంతో ఇండస్ట్రియల్ రంగంలో రాజకీయ రంగంలో విశిష్ట సేవలందించినందుకు గాను రెడ్డి గర్జన ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని పరిణయ కన్వెన్షన్ హాల్ లో ఉగాది పురస్కారం అవార్డును అందుకున్నారు. చింతలపూడి భాస్కర్ రెడ్డి విద్యార్థి దశలోనే ఉద్యమ జెండా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ ఒక వైపు చదువు పోరాటాన్ని ఎంచుకొని చిన్నతనంలోనే చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో శాంతి అభ్యుదయం శాస్త్రీయ విద్యా విధానంపై విద్యా రంగ సమస్యల సాధన కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించి రాజకీయ రంగ ప్రవేశం చేసిన భాస్కర్ రెడ్డి మొదటి నుంచి రాజకీయాల్లో సైతం సేవా దృక్పథంతో తన వెన్నంటి ఉండే వారికి ప్రజలకు తనదైన శైలిలో సహకారం అందించాలని వరవడితో భాస్కర్ రెడ్డి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు . తన స్వగ్రామమైన శాంతిగూడెం కు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా బస్సు షెల్టర్ నిర్మించారు. రైతులకు సంబంధించిన రైతు వేదికకు తన సొంత భూమిని అందించి రైతు పక్షపాతిగా నిలిచారు. గ్రామంలో ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీ గా ఉంచేందుకు ఆ దిశగా తీర్చిదిద్దేందుకు ఆయన సతీమణి ఇందిరా భాస్కర్ రెడ్డి సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో ఎనలేని సేవలు అందించారు. గ్రామంలో గుడి బడి బలోపేతానికి వారి కృషి మరువలేనిది. హైదరాబాదులో సామాన్య ప్రజలు నిరంతరం శ్రమను నమ్ముకుని జీవించే సగటు కూలీల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కూలీల పిల్లలకు కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు 2008లో రాయల్ మోడల్ హై స్కూల్ హైదరాబాద్లోని



ఎన్టీఆర్ నగర్లో భాస్కర్ రెడ్డి ఫౌండర్ మరియు చైర్మన్ గా ప్రారంభించి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించారు. 2013 2014 సంవత్సరంలో దేవరకొండ ప్రాంతంలో కాటన్ ఇండస్ట్రీ లేని రోజుల్లో కాటన్ ఇండస్ట్రీని ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు యువతకు ఉద్యోగ ఉపాధిని కల్పించారు రైతులకు ఇబ్బంది పడకుండా కంపెనీ ఏర్పాటుచేసి నాటి నుండి నేటి వరకు కూడా రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుకు గిట్టుబాటు ధరనందిస్తూ రైతుకు రండి లేనివిధంగా కంపెనీకి వచ్చిందంటే పని అయిపోయే విధంగా భాస్కర్ రెడ్డి చొరవ తీసుకోవడం శుభ పరిణామం. ప్రస్తుతం ఇటీవల జరిగిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో చింతలపూడి భాస్కర్ రెడ్డి తన స్వగ్రామం శాంతి గూడెం గ్రామానికి సర్పంచ్ గా సేవలందిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటయ్యాక నూతనంగా ఏర్పాటు అయినా శాంతి గూడెం గ్రామానికి మొదటి సర్పంచిగా చింతలపూడి ఇందిరా భాస్కర్ రెడ్డి రెండవ సర్పంచిగా చింతలపూడి భాస్కర్ రెడ్డి ఎన్నిక కావడం గమనార్హం. భాస్కర్ రెడ్డి సేవలను గుర్తించిన రెడ్డి గర్జన జాతీయ తెలుగు మాసపత్రిక వారు సేవా దృక్పథం తో ఇండస్ట్రియల్ రంగంలో విశిష్ట సేవలు అందించిన చింతలపూడి భాస్కర్ రెడ్డికి ఉగాది పురస్కార అవార్డును అందించడం పట్ల కుటుంబ సభ్యులు తోటి స్నేహితులు గ్రామస్తులు అభిమానులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆడపిల్లల బ్రూణ హత్యలు నివారించాలి : సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త /మార్చి 17/**

**నల్గొండ జిల్లా ప్రతినిధి : శంకర్**

ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ లో గల ( జడ్పీహెచ్ఎస్ నందిపాడ్)మిర్యాలగూడ నందు సిడిపిఓ రేఖల మమత మేడం ఆదేశాల మేరకు బేటీ బచావో బేటి పడావో(దీదీదీ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బాల్యవివాహములు నఅంశం పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించి పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను బహుకరించనైనది .ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ సి హెచ్. పద్మ మాట్లాడుతూ... ఆడపిల్లల భ్రూనహత్యలు నివారంచాలి.ఆడపిల్లలు పుట్టినచో వద్దు అనుకునే వారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలి. ఆడపిల్లలను అక్రమ దత్తత ఇవ్వరాదు . ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతితల్లి తండ్రిది మొదటి బాధ్యత. అలాగే ఆడపిల్లలను రక్షించుకోవటం మనందరి పైన బాధ్యత ఉంది.ప్రస్తుత కాలంలో మొబైల్ లో అనేకరకాల యాప్స్ ల వలన ఆడపిల్లలు ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరితప్రభావితమై అబ్బాయిలకు లొంగిపోయి ఎన్నో మోసాలకు గురి అవుతూ ఉన్నారు నలుగురిలో అవమానం తట్టుకోలేక తనఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇందుకు కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలకు లొంగిపోవడం జరుగుతుంది. ఇలాంటి క్రైమ్స్ కు ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికి చేరావేయాలని అలాగే బాల్యవివాహాలను అరికట్టాలని,ఆడపిల్లలకు. 18సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేంత వరకు వివాహాలు జరపరాదని. చట్టరీత్యానెరమని, శిక్షాఅర్హులు అవుతారని అవగాహన కల్పించారు .ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు



చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 181,112, 100 లకు కాల్ చేసి తెలియపరచాలని గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి , పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని , అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

**సూపర్వైజర్ :సిహెచ్ పద్మ**

జెడ్పీహెచ్ఎస్ నందిపాడ్ హెచ్ ఏం .. రాఘవరెడ్డి 11వ వార్డ్ కౌన్సిలర్.. అంజిబాబు ఎ న్ మ్.. హేమలత. స్కూల్ టీచర్.. జానయ్య. ౹ా... సావిత్రి అంగవాడి టీచర్స్ : సునీత, మంగ, నాగమణి, ఆశ వర్కర్ ఉషా

స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాద విద్యార్థికి 32,000 ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఓ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్ళాడు. ఈ విషయాన్ని దేవరకొండ పట్టణంలోని బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ యజమాన్యానికి తల్లిదండ్రులు విన్నవించారు వెంటనే స్పందించిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య ప్రిన్సిపాల్ పాఠశాల విద్యార్థుల నుండి మరియు పాఠశాల ఉపాధ్యాయులు డైరెక్టర్స్ నుండి 32 వేల రూపాయలను వసూలు చేసి దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు చేతుల మీదుగా మంగళవారం వారి బంధువులకు అందించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ విద్యార్థి త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తూ తమ పాఠశాల నుండి సైతం తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ 100 సంవత్సరాల జీవితాన్ని పణంగా పెట్టి బైకులు వేగంగా నడపవద్దని మైనర్లకు బైకులు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఏ తల్లిదండ్రులు 18 సంవత్సరాలు లోపు విద్యార్థులకు బైకులు ఇవ్వవద్దని ఎంతో ఆర్థిక ఇబ్బందిలో ఉన్న తల్లిదండ్రుల కోసం మానవతా హృదయంతో ఆపదలో ఉన్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని అన్నారు. వారందరికీ అభినందలు తెలుపుతున్నానని తెలిపారు.




ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య , ప్రిన్సిపాల్ బండారు నిశ్చల చైర్మన్ ఇల్లందుల శ్రవణ్ కుమార్, డైరెక్టర్స్ పున్న వెంకటేశ్వర్లు, ఆలంపల్లి మురళి, మోర అశోక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాన్ ప్రకారమే మా కార్యకర్తల పై దాడి చేశారు - బిజెపి

## - చండూరులో బిజెపి చేపట్టిన బంద్ సంపూర్ణం

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి మార్చి 17:**

చండూరు మున్సిపాలిటీలోఆదివారం బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా చండూరు పట్టణంలో వ్యాపార సంస్థలు బంద్ చేయించిన బిజెపి నాయకులు. బంద్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్,బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం ప్రకారం గతంలో హెచ్చరించిన మాదిరిగానే నిన్న దాడి చేశారు,ఈ దాడిని ప్రజాస్వామ్యం నమ్మే యావత్ ప్రజాస్వామ్యాన్ని నమ్మేట్టు ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరిగి ఉండవు. ఇది పథకం ప్రకారము బిజెపి కార్యకర్తలను హత్య చేయడానికి ప్లాన్, మున్సిపల్ ఎలక్షన్లు జరిగి నెల రోజులు కాకముందుకే చండూరులో గుండా రాజకీయాలు మొదలయ్యాయి, కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని నిన్న బిజెపి బంధు ప్రకటించింది దానికి అనుగుణంగా చండూరు. మున్సిపాలిటీ ప్రజలు స్వచ్ఛందంగా బందు పాటించారు దానికి భారతీయ జనతా పార్టీ తరఫున చండూరు మున్సిపాలిటీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బిజెపికి కార్యకర్తలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినత్ పత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు ఉన్నారు.




# పారిశుద్ధ్య కార్మికుల వైద్య శిబిరంలో పాల్గొన్న కౌన్సిలర్

**దేవరకొండ నీలగిరి వార్త**

పారిశుద్ధ్య కార్మికుల వైద్యం ఆరోగ్యం పట్ల ప్రభుత్వమే శ్రద్ధ వహించాలని 16వ వార్డ్ కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పురపాలక లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడి పారిశుద్ధ కార్మికులకు మందులు అందజేశారు.




# ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి

## - ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం నాడు సూర్యాపేట పట్టణం లో సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం ఆధ్వర్యంలో పట్టణంలో గల సిఎంఆర్ షాపింగ్ మాల్ ఉద్యోగులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భద్రతా అంశాల గురించి పోలీస్ శాఖ వివరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. దీనిలో భాగంగానే రోడ్ భద్రత పట్ల అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారులను ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. ప్రమాదాల నివారణకు అవగాహన నియమాలు పాటించడమే ప్రధాన మార్గమని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని కోరారు.




# సూర్యాపేట లో మొదటిసారిగా క్యాన్సర్ కి శస్త్రచికిత్స

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని మన అమ్మ హాస్పిటల్ నందు క్యాన్సర్ వ్యాధి తో భాదపడుతున్న మహిళకు హాస్పిటల్ వైద్య బృందం ఆద్వర్యంలో అరుదైన శస్త్రచికిత్స చేశారు. వాళ్ళాల గ్రామానికి చెందిన మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పి తో బాధ పడుతోంది. సూర్యాపేట లో మన అమ్మ హాస్పిటల్ లో సంప్రదించగా, డాక్టర్ నాగార్జున జనరల్ మరియు లాప్రోస్కోపిక్ సర్జన్ స్కాన్ చేసి అపెండిక్స్ దగ్గర క్యాన్సర్ కణితి తయారయ్యిందని గుర్తించారు. డాక్టర్ దాములూరి రాము (క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు)ఆధ్వర్యంలో 5 గంటలు శస్త్రచికిత్స నిర్వహించి కణితి ని మరియు అది వ్యాపించిన పేగు అంచులని తొలగించి మళ్లీ ఇలియోసీకల్ ఎనస్తొసమిస్ సర్జరీ చేసి విజయవంతంగా క్యాన్సర్ కణితిని మొత్తం తొలగించారు. డాక్టర్ నాగార్జున, డాక్టర్ నాగ డాలియా వెన్న, డాక్టర్ ఇందిరా , డాక్టర్ సుధీర్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దేవరకొండ పురపాలక లో పారిశుద్ధ్య కార్మికుల వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం ఆరోగ్యంగా ఉంటుందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికలో భాగంగా దేవరకొండ పట్టణంలోని పురపాలకలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు మెప్మా సిబ్బందికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ సారధ్యంలో వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పట్టణ వార్డు కౌన్సిలర్స్ హనుమంతు సాయి చంద్ర గౌడ్,కేతావత్ రూప్లనాయక్, అంకులమ్మ అంకురి సుమలత,మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, గుద్దేటి సత్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 8 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

- 500 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు

104 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం

**నీలగిరి వార్త / మార్చ్ 17 / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొండవారిగూడెం గ్రామ శివారులో గల కాళీ స్థలంలో కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం పై దాడి చేయగా 8మంది పేకాటరాయుళ్ళు,500 రూపాయలు నగదు, 104 ప్లేయింగ్ కార్డులు, గ్రౌండ్ న్యూస్ పేపర్ షీట్లు స్వాధీన పరచుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మల్లికంటి లక్ష్మయ్య తెలిపారు. ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# వాటర్ ట్యాంక్ ను చేయించిన16వ వార్డ్ కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 16వ వార్డుకు సరఫరా జరిగే మంచినీటి ట్యాంకు ను 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ మంగళవారం సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించడంతో మునిసిపల్ ఆధ్వర్యంలో తాను సిబ్బందితో శుభ్రం చేయించానని తెలిపారు. రక్షిత మంచినీరు ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని సంకల్పంతో ఎప్పటికప్పుడు ట్యాంకులను శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన నీరును అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు .ఈ సందర్భంగా వార్డు ప్రజలు సైతం కౌన్సిలర్ పై ప్రశంసల జల్లులు కురిపించారు.



# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ ప్రారంభం

రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం

ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు

20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'

22న నర్మెట్టలో సిఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,మార్చి17 నీలగిరివార్త:**

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక చేసిన రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక 'ఫార్మర్ కిట్లను' అందజేసి రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకం వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు వాతావరణం కలుషితం అవుతున్న తరుణంలో, మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులే రైతులకు, సమాజానికి క్షేమకరమని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి, ఒక్కో క్లస్టర్ నుండి 125 మంది చొప్పున మొత్తం 61,125 మంది రైతులను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. వీరికి అవగాహన తో పాటుగా ఫార్మర్ కిట్లను అందజేశారు. 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'రైతు మహోత్సవ' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. 50కి పైగా స్టాల్స్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటుందని అన్నారు. 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ల్గ÷తులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక ఆదాయాన్ని గడించాలని మంత్రి ఆకాంక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమంలో లక్ష్యానికి మించి 110శాతం నమోదు చేసి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలచి కేంద్ర ప్రభుత్వం ద్వారా 422.64 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకం పొందడంలో కీలక పాత్ర పోషించిన వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు జిల్లా వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా మంత్రి భినందించారు ప్రకృతి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని సూచించారు. రూ42 కోట్లతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 489 క్లస్టర్లు దాదాపు 61,125 ఎకరాలలో ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం సాగు విధానంలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికా చేయడం జరిగిందని అందుకు గాను 61,125 మంది రైతులను ఎంపిక చేసి రైతు వేదికలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేసారు. అంతే గాక వీరికి సాగులో మరియు మార్కెటింగ్ లో తోడ్పడే విధంగా కృషిసఖి లను క్లస్టర్ కు ఇద్దరు చొప్పన నెలకి 5000 గౌరవ వేతనం ఇచ్చి నియమించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బీజామృతం, జీవామృతం, దశపర్ణి వంటి జీవ ఉత్పాదకాలు స్వయంగా తయారు చేసుకోలేని రైతుల కోసం ప్రభుత్వం జీవ ఉత్పాదక తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు రూ లక్ష కేటాయించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నర్మెట్టలో రైతు మహోత్సవాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ, పశు సంవర్ధక మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే దాదాపు 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22న నర్మెట్టలో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా మొదటి విడుత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# మండల అభివృద్ధి పై స్థానిక నాయకులు దృష్టి పెట్టాలి

- గతంలో మంజూరైన నిధులను రద్దు చేయడం ఏమిటి?

- మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 17 :**

నూతనంగా ఏర్పాటైన గట్టుపల్ మండల అభివృద్ధిపై అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు దృష్టి పెట్టాలని మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు.మంగళవారం మండల కేంద్రం లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మండల కేంద్రానికి రెండు వరుసల రహదారి కోసం నిధులు మంజూరు చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మండలాన్ని అభివృద్ధి చేయకుండా గత ప్రభుత్వంలో మంజురైన నిధులను కూడా రద్దు చేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. మండలనికి అనుసంధాన మైన రోడ్లు గట్టుప్పల నుండి వాయిలపల్లి గట్టుప్పల నుండి పుట్టపాక, ఇడికూడా నుండి నారాయణపురం వరకు డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. మండలం లో అద్దె భవనలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ హయాంలో చేనేత కార్మికులకు చేనేత క్లస్టర్ కింద మంజూరు చేసి 500 స్టాండు మగ్గాలు, 100 ఆసు యంత్రాలు పంపిణీ చేశామని చెప్పారు.ఇంకా 150 మందికి పైగా మగ్గాలతో పాటు ఆసు యంత్రాలు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మంజూరు చేసి కార్మికులకు అందజేయాలని కోరారు. పెండింగ్ ఉన్న ప్రాథమిక పాఠాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి అందు బాటులో తీసుకరావాలని అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల



గత రెండేళ్లుగా అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మండలం ఏర్పడి మూడు సంవత్సరాలు దాటినా నేటి వరకు ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు స్థలం కేటాయించడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పున్న కిశోర్, చిలుకూరి ఆంజయ్య కర్నాటి వెంకటేశం, బావండ్ల శ్రీనివాస్, పున్న ఆనంద్, నారని జగన్, జూలూరు పురుషోత్తం, నేలంటి వెంకటేశం, చెరిపల్లి నాగేష్, ఖమ్మం రాజశేఖర్ పెదగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బచ్ ఫన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ కార్నివాల్ 2026









**దేవరకొండ నీలగిరి వార్త**

బచ్పన్ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ఇంగ్లీష్ కార్నివాల్ 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ డిఎస్పి ఎం.వి శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మూడవ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులచే జరిగిన ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ హాజరు కాగా వారిని పాఠశాల యజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవరకొండ లాంటి ప్రాంతంలో ఇలాంటి స్కూల్లు నిర్మింపజేసి మంచి విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని తెలిపారు. బచ్పన్ ఆక్స్ఫర్డ్ స్కూల్ అనేది ఒక బ్రాండ్ అని ఇలాంటి మంచి పాఠశాలను నడిపిస్తూ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ భవిష్యత్తు తరాలకు విద్య అవసరాలను తెలియజేశారు. ఎంతో సృజనాత్మకంగా నిర్మాణాత్మకంగా ఆంగ్ల పదవి విజ్ఞానం ఇంగ్లీష్ భాష పై నైపుణ్యం సంభాషణ నైపుణ్యాలను ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడడం భారతీయ పండుగలు వాటి విలువలు సంస్కృతిక వైవిధ్యం భారతీయ లౌకికత సంబంధించిన మత మత విశ్వాసాలు మన చుట్టూ ప్రతినిత్యం ప్రజలకు ఉపయోగపడే బ్యాంకులు పోస్టల్ సేవలు పోలీస్ స్టేషన్లు ఫైర్ స్టేషన్లు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ ఆసుపత్రులు మొదలగు సంస్థలు అందించే ముఖ్యమైన సేవలు తెలియజేస్తూ 108 112 డైల్ నెంబర్ల వలన కలిగే ప్రయోజనాలు వాటి ఉపయోగించుకునే విధానాలు మానవతా విలువలు కు సంబంధించిన హిందూ ముస్లిం క్రిస్టియన్ బౌద్ధ జైన సిక్కు మొదలైన మతాల విశ్వాసాలు గురించి విలువలు ఆంగ్లభాష భాగాలు వాటి వివరణలు సృజనాత్మకత బృంద సహకారాలు మన సంస్కృతి అవగాహనాలు వాటికి సంబంధించిన అన్ని అంశాలు విద్యార్థులు బృందంగా ఒక్కొక్కర్లుగా ఆంగ్ల భాష నైపుణ్యాలతో ఎంతో ఉత్సాహంగా వివరణలు ఇవ్వడం జరిగింది .సూపర్ మార్కెట్లో ఇతర పండ్లు కూరగాయలు పూలు మార్కెట్లో వ్యాపారం ఎలా నడుస్తుందనే వివరాలు మార్కెట్ను ఏర్పాటు చేసి వివరించారు సోషల్ అవేర్నెస్ లో భాగంగా నీటి లభ్యత వినియోగం దుర్వినియోగం చేయకుండా ఉండడం ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలు మొబైల్ ఫోన్ అధికంగా ఉపయోగించడం వలన కలిగే నష్టాలు డ్రగ్స్ వినియోగం దాని నష్టాలు ఆల్కహాలు వినియోగం నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మోడల్స్ అండ్ చార్ట్ రోల్ ప్లే సమాజానికి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ బండారు నిశ్చల తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవరకొండ డిఎస్పి ఎంబీఏ శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ నేను ఎన్నో పాఠశాలలు తిరిగాను కానీ ఇటువంటి విన్నతమైన విద్యార్థులకు తల్లిదండ్రులకు సామాజికంగా ఎంతో విలువైన అంశాలను చక్కగా అందించినందుకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు మేనేజ్మెంట్కు అభినందించారు .పుణ్యాలు మత పద్ధతులు మార్కెట్లో ప్రఖ్యాత వ్యక్తులు వారి మార్గదర్శకాలు సామాజిక అంశాలు అందించారని ఇటువంటి పాఠశాలలో విద్యార్థులు చదవడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య ,ప్రిన్సిపాల్ బండారు నిశ్చల , చైర్మన్ ఇల్లందుల శ్రవణ్ కుమార్ డైరెక్టర్స్ పున్న వెంకటేశ్వర్లు ఆలంపల్లి మురళి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

- ఫిట్నెస్ చార్జీలు పక్క రాష్ట్రాల మాదిరిగా

1000 రూపాయలు మాత్రమే వసూలు చేయాలి.....

-పక్క రాష్ట్రాల్లో ఉన్నట్లుగా కేవలం వెయ్యి రూపాయలు

మాత్రమే ఫిట్నెస్ చార్జీలు వసూలు చేయాలి

- కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 17**

మునగాల:ఫిట్నెస్ చార్జీల పేరిట 15 ఏళ్లు దాటిన లారీలకు రూ. 30 వేల వరకు వసూలు చేయడాన్ని నిలిపివేయాలని కోరుతూ కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానిని కలిసి కోరారు. మంగళవారం గుడిబండ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఎం వి ఐ కార్యాలయానికి వెళ్లి హైకోర్టు స్టే ఆర్డర్ ఉత్తర్వుల కాపీని అందజేశారు. పక్క రాష్ట్రాల్లో ఉన్నట్లుగా కేవలం రూ. 1,000 మాత్రమే ఫిట్‌నెస్ ఛార్జీలు వసూలు చేయాలని వారు కోరారు. రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను సడలించాలని విన్నవించారు.ఈకార్యక్రమంలో లారీ అసోసియేషన్ కోదాడ అధ్యక్షుడు తునాం కృష్ణ,సెక్రటరీ యలమందల నరసయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, నాగేశ్వరరావు, నరసరాజు, శ్రీను, ప్రభాకర్, కనగాల, గౌసు, జానీ బాబా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రప్రభుత్వంఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలేదు బిజెపి మండల పార్టీఅధ్యక్షులు మైలార్ శెట్టి నాగేశ్వరరావు

- తహసిల్దార్, కు వినతిపత్రం అందజేసిన బిజెపి పార్టీనాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 17**

మునగాల:ఎన్నికలసమయంలో రాష్ట్రప్రభుత్వం ఇచ్చినహామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి పార్టీ మండలఅధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు, విమర్శించారు, మంగళవారం మునగాల తహసిల్దార్ కార్యాలయంలో సరిత, కి వినతిపత్రం అందజేయడంజరిగింది, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరుద్యోగ భృతి రైతు భరోసా కళ్యాణ లక్ష్మి పథకాల అమల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అదే విధంగా ఆసరా పింఛన్లు గృహ నిర్మాణ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా భూసమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లాప్రధానకార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ రావు,జిల్లాకార్యవర్గ సభ్యులు రణబోతు శ్రీనివాస్ రెడ్డి, రెడ్డిపల్లి సైదులు, గోవిందచారి, బేతం కపిల్ రెడ్డి,వీరబోయిన వినోద్, పాశం పవన్, రాజేష్, గుండు ప్రకాష్, సోమిరెడ్డి వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు



- శ్రీ భువరాహా ఇష్టి, సదస్యం, మహా అన్న ప్రసాద వితరణ, శతగళ విష్ణు సహస్రనామ పారాయణం, రథోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల భాగంగా 5 వ రోజు ఉదయం భువరాహ ఇష్టి కార్యక్రమం జరిగింది అలాగే మధ్యాహ్నం సదస్యం వరంగల్ పట్టణంలోని ప్రముఖ వేద పండితులు ఘనపాటి లు వచ్చినారు రయ్యాల రాఘవాచార్యులు, షణ్ముఖ శర్మ, విజయకుమారచార్యులు మట్టపెల్లి హరిప్రసాద్ శర్మ దేవాలయ అర్చకులు అరుట్ల గోపాలచార్యులు మహిళా భక్త బృందం దేవస్థాన పాలకమండలి సభ్యులు అలాగే ఈరోజు మధ్యాహ్నం సుమారు 1000 మంది పైన భక్తులకు మహా అన్నప్రసాద వితరణ జరిపినాం దాతలుగా చకిలం వెంకటేశ్వర్లు, కల్వ రాజ్ కుమార్, నగుబోతు రమేష్ వున్నారు మంగళవారం దేవాలయానికి రైస్ మిల్లర్స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్ కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి కోటేశ్వరరావు అలాగే రైస్ విల్లర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తోట సంపత్ కుమార్ రైస్ మిల్లర్స్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సాయంత్రం 4:00 గంటలకి శతగళ విష్ణు సహస్రనామ పారాయణం సుధాకర్ టీము మరియు సుందర సత్సంగ్ వరంగల్ భక్త బృందం మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో సుమారు 150 మంది పాల్గొన్నారు. దేవస్థాన బ్రహ్మోత్సవ కమిటీ పాల్గొన్నారు రథోత్సవ కార్యక్రమం సాయంత్రం పురవీధుల గుండా





స్వామివారి రథం కొత్తవాడ, ఎంజి రోడ్ మట్టెవాడ ప్రాంతా ప్రజలకు దర్శనమిచ్చి మళ్లీ దేవాలయం కు చేరినాది అలాగే రేపు ఉదయం పూర్ణాహుతి, శ్రీ చక్ర స్నానము, శ్రీ పుష్పయాగం జరుగునని దేవాలయ అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ తెలిపినారు రేపుకూడ మధ్యాహ్నం మహా అన్న అన్న ప్రసాదవితరణ జరుగునని తెలిపారు.

# ద్రోన్ల వినియోగంపై అవగాహన

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల రైతు వేదికలో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి రాధా మాట్లాడుతూ.. సాగులో డ్రోన్ల వినియోగం, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. ఆధునిక యంత్రాలను వాడటం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొని సరికొత్త సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహిఛానరు... ఈ కార్యక్రమం లో రైతు లు పాలుగోన్నారు...




# దావత్-ఏ-ఇఫ్తార్‌లో పాల్గొన్న వరంగల్ డీసీసీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హన్మకొండ 50వ డివిజన్ పరిధిలోని జులైవాడ మసీద్‌లో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అయూబ్ మహమ్మద్ గారు మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొని అన్ని మతాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర మాసం ద్వారా మనుషుల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ కాజిపేట్ దర్గా పీఠాధిపతి శ్రీ సయ్యద్ షా గులాం ఆఫ్జల్ బియబాని (కుస్రో పాషా) , తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ , హన్మకొండ జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా భేగ్ , స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత-కిషన్ కుమార్ , ఇతర ప్రజాప్రతినిధులు, మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# హిందూ సంకల్ప యాత్ర ని విజయ వంతం చెయ్యండి

## - నాగపురి వెంకటేష్ గౌడ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హిందూ సేవా సమితి అధ్యక్షులు శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో మన ఓరుగల్లులో శ్రీరామనవమి రోజున సాయంత్రం 4 గంటలకు హిందూ సంకల్ప యాత్ర (బైక్ రైలీ ) నిర్వహించడం జరుగుతుందని హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపూర్ వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు దానికి ఈ యాత్ర కాజీపేట లోని కడిపికొండ బ్రిడ్జి వద్ద ప్రారంభమై సుబేదారి హనుమకొండ చౌరస్తా మీదుగా పోచం మైదాన్ మీదుగా దుర్గేశ్వరాలయంలో పూర్తవుతుందని తెలిపారు యాత్ర కి సంబంధించినటు వంటి కరపత్రాలు వాల్ పోస్టర్స్ మంగళవారం భద్రకాళి దేవాలయంలో భద్రకాళిదేవాలయం అర్చకులు వివేక్ శర్మ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయ్యగారు మాట్లాడుతూ ఇట్లాంటి శోభయాత్రలు హిందువులలో చైతన్యం ఐక్యతను నింపడానికి ప్రయత్నిస్తాయని అన్నారు హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ మాట్లాడుతూ శ్రీరాముడి 12 ట్ విగ్రహతో భారీ శోభయాత్ర ఉంటుంది అని అన్నారు వరంగల్ ట్రైసిటీస్ లోని రామభక్తులు హిందూ భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు హనుమాన్ భక్తులు వేలాదిగ తరలి వచ్చి హిందూ విజయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు 27.03.2026 శుక్రవారం సా. 5.00 గం,, లకు స్థలం. ఖాజీపేట కడిపికొండ బ్రిడ్జ్ వద్ద ప్రారంభం అయ్యి దుర్గేశ్వరలయం లో పూర్తి అవుతుంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి డా. వీ..తరుణ్ రెడ్డి వీణ ఖీశ్రావీ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి హాస్పిటల్స్ ముఖ్య అతిథి శ్రీ కమలంనాద భారతి స్వామి వారు ప్రముఖ హిందూ ధర్మ ప్రచారకులు కృష్ణా జిల్లాలోని కేసరపల్లి



భువనేశ్వరీ పీఠాధిపతి. హిందూ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణపై ప్రవచనాలు ఇస్తూ, దేవాలయాల రక్షణ మరియు హిందూ ఐక్యత కోసం చురుగ్గా పనిచేస్తున్నారు. ఆయన సామాజిక అంశాలపై, ముఖ్యంగా హిందూ ధర్మంపై తన గళాన్ని బలంగా వినిపిస్తారు.ముఖ్య అతిథి చికోటి ప్రవీణ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వస్తునారు సాయంత్రం 8 గం. లకు హనుమకొండ చౌరస్తా లో బహిరంగ సభ ఉంటుంది కావున హిందూ బంధువులందరూ వేలాదిగా తరలి వచ్చి బైక్ ర్యాలీ ని విజయవంతం చేయగలరు హిందూ సేవా సమితి సభ్యులు కార్యకర్తలు వెంకట్ రెడ్డి క్రాంతి నిఖిల్ రవి నవీన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ 3150 అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో

- ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సానిటరీ కిడ్స్ ప్యాడ్స్ అందజేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్టిక్ 3150 గణేష్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్బిఐ బ్యాంక్ సౌజన్యముతో రోటరీ క్లబ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల బాలికలకు 7.8.9.10 బాలికలకు పునర్ వినియోగ సానిటరీ పాడ్స్ 60 వేల ప్యాడ్స్ 7 సెక్టార్లుగా విభజించి దాదాపుగా మూడున్నర కోట్లతో నిర్వహించడం అభినందినీయమని స్తంభంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 66 మందికి మామునూరు ఫోర్త్ బెటాలియన్ నందు జడ్పీహెచ్ఎస్ హై పాఠశాల 36 పెరిక వాడలో రైల్వే హైస్కూల్లో 38 బాంబే రైస్ మిల్ ప్రభుత్వ పాఠశాల కరీమాబాదులో 28 మందికి అందజేసినారు రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ 3150 అధ్యక్షులు మదురి గణేష్ మాట్లాడుతూ బాలికలు రుతుక్రమంలో భయపడొద్దు అన్నారు జీవన విధానంలో భాగమని పరిశుభ్రత పాటిస్తూ భవిష్యత్తులో ఆరోగ్యం సమాజాన్ని నిర్మించాలని అది బాలికల ద్వారానే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పొన్న హరినాథ్ బేతి అశోక్ బాబు బేతి శంకరయ్య ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మామునూరు మాజీ సర్పంచి తదితరులు పాల్గొన్నారు.




# యూనివర్సిటీ ఆర్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవం

- చైర్మన్ గా ఈ బిక్షపతి వర్కింగ్ చైర్మన్ గా డాక్టర్ మాదాసి కనుకయ్య, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్ ఏకగ్రీవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం రోజున మధ్యాహ్నము 12- 30 గంటలకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించడమైనది. ఇందులో ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్గా డాక్టర్ డి బిక్షపతి ని,వర్కింగ్ చైర్మన్ గా డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆర్ట్స్ కళాశాల శతాబ్ది ఉత్సవాలు జరగబోయే సందర్భంలో ఈ ఎన్నికలు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. మిగతా కార్యనిర్వాహక కమిటీ కొద్ది మార్పులతో కొనసాగుతుందని తెలపడం అయినది. వీరి పదవి కాలము రెండు సంవత్సరాలు కొనసాగుతుంది ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారులుగా గత ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ పి కరుణాకర్ రావు, డాక్టర్ వి రాజశేఖర్, డాక్టర్ తిరునగరి శేషు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ హరి కుమార్, డాక్టర్ ఓ మాధవి వ్యవహరించారు.



# నాటు సారా తయారీపై ఉక్కుపాదం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం, పలు గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. రాజేశ్వరపురం వద్ద 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హేమలత వెల్లడించారు. అక్రమ మద్యం రవాణా, సారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



# మున్నూరు కాపు నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం

## - వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు అధ్యక్షుడు కొండ దేవయ్యలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ మొదట ఎన్నికలలో గెలిచిన అందరి కౌన్సిలర్లకి సన్మానం చేసే కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లకి సన్మానం చేయడం జరిగిందని అన్నారు గెలిచిన వారందరూ రాజన్న క్షేత్రంలో గెలవడం అదృష్టంగా భావించి మీవి వార్డులలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కులాలకతీతంగా సామాజిక సేవలో ముందుండే కొండ దేవయ్య కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సత్రం ప్రతినిధులు కూరగాయల మల్లేశం కూరల దేవయ్య పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బిజెపి కౌన్సిలర్స్ కుమ్మరి శంకర్ మంగళ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ బోనాల సాగరిక శివ రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం కోల దన్ను జవాజీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల హామీల కార్యాచరణ ప్రకటించాలి

- కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి అనుమతితో తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇప్పుడు జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయాలి సీఎం రేవంత్ రెడ్డి కి సంబంధిత మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి సహచర మంత్రులు అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేసి కార్యాచరణ ప్రకటించాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు కవులు రచయితలు కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు వెన్నమల్ల వెంకటేష్ పాల్గొన్నారు.






# 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

- తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు విమర్శించారు. మంగళవారం గ్యారంటీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు అందించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్,రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం రేగుల రాజ్ కుమార్, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ చవితిలో నిండు అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని అవమానించి బహిష్కరించి వెళ్లిన ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో నివసించాలంటే జాతీయగీతం వందేమాతర గీతం ఆలపించాల్సిందేనని హెచ్చరించారు.



# అనుపురం అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు అంగన్వాడి సెంటర్ 2 లో అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విమల ఆధ్వర్యంలో పిల్లలు తల్లులు ఆయా కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీలో కొనసాగుతున్న కోల్డ్ వార్..

# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డాక్టర్ వికాస్

- జిల్లా పార్టీ పక్షాన వేములవాడలో
- ఘన సన్మానం.. బీజేపీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ల డుమ్మా.
- మరోసారి బయటపడిన విభేదాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో బీజేపీ మధ్య కోల్డ్ వార్ కొనసాగుతూనే ఉంది. గడిచిన 2023 అసెంబ్లీ ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ చెన్నమనేని వికాస్ బరిలో నిలిచిన విషయం తెలిసిందేవేములవాడ నియోజకవర్గంలో బీజేపీ మధ్య కోల్డ్ వార్ కొనసాగుతూనే ఉంది. గడిచిన 2023 అసెంబ్లీ ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ చెన్నమనేని వికాస్ బరిలో నిలిచిన విషయం తెలిసిందే. బీజేపీ సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తనయుడిగా రాజకీయ అరంగేటం చేశారు. అయితే విద్యాసాగర్ రావు శిష్యుడు ప్రతాప రామకృష్ణ ప్రస్తుతం వికాస్ రావును విభేదిస్తూ ఏడాదిగా ఇద్దరి మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. వేములవాడలో ఆయనకు పట్టు లేకుండా చేసేందుకు ప్రతాప రామకృష్ణ ప్రయత్నం చేస్తూ నాయకులను కట్టడి చేస్తున్నారు. అయితే గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో రామకృష్ణ తన అనుకూల వర్గానికి టికెట్లను కేటాయించడమే కాకుండా గెలుపులో కూడా కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయన తన వర్గీయులపై పట్టు సాధిస్తుండగా తాజాగా మరోసారి ఇద్దరి మధ్య కోల్డ్ వార్ బయటపడింది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ చెన్నమనేని వికాస్ ను పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే జిల్లా పార్టీ అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో మంగళవారం పెద్ద ఎత్తున సన్మాన సభను



ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరికి పిలిచి వేడుకను నిర్వహించారు. అయితే ఈ వేడుకకు వేములవాడ పట్టణానికి చెందిన 8 మంది కౌన్సిలర్లతో పాటు బీజేపీ జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ కూడా గైర్హాజరయ్యారు. ఆయన అనుచర వర్గం దాదాపు పది మంది దాకా పార్టీ నాయకులు కూడా ఎవరు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో సన్మాన సభ జరిగిన ప్రధానంగా 8 మంది పార్టీ కౌన్సిలర్లు ఉన్న సభకు హాజరు కాకపోవడం ఇప్పుడు ప్రస్తుతం పార్టీ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఏది ఏమైనా కొంతకాలంగా జరుగుతున్న కోల్డ్ వార్ ప్రస్తుతం వేములవాడలో హాట్ టాపిక్ గా మారింది.

# నాంపల్లి అంగన్వాడి సెంటర్ లో ఏఎల్ఎంఎస్సి మీటింగ్





- 5వవార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ మరియు 6 వ వార్డ్ కౌన్సిలర్ కాసే శ్రీనివాస్ ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి


రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ పట్టణం నాంపెల్లిలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యుల తో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి 5వ వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ మరియు 6 వ వార్డ్ కౌన్సిలర్ కాసే శ్రీనివాస్ మరియు హెచ్ఎం వత్సల అధ్యక్షతన కమిటీ సభ్యులుగా ఆశ వర్కర్, గర్భిణీలు ఏడు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరాల తల్లులు,సైన్స్ టీచర్, కిశోర బాలిక, స్వయం సహాయక సభ్యులు అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్ ఆధ్వర్యంలో అధికార ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం పంపిణీ పై అవగాహన కల్పించి, గర్భిణీ బాలింతలు ఆరోగ్యపరంగా ఉండేందుకు ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని అలాగే ప్రతినెల ఒక కేజీ బరువు పెరగాలని,0-6 పిల్లలకు అన్న ప్రసన్న, చేయడం జరిగింది. 3-5 సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం గావించి అన్నప్రాసన చేయించారు పిల్లలకు యూనిఫాం అందజేశారు. డాక్టర్ ఐశ్వర్య ఆధ్వర్యంలో పలు సలహాలు సూచనలు,చేయడం జరిగింది. చిన్నపిల్లలకి హైట్ వెయిట్ మెజర్మెంట్ బలహీనమైన పిల్లలకి బలవర్ధకమైన పౌష్టికాహారం ప్రత్యేకంగా అందించడం లాంటిది కార్యక్రమాలను వివరించినట్లు తెలిపారు. వార్డ్ కౌన్సిలర్ లకు మరియు డాక్టర్ ఐశ్వర్య హెచ్ఎం అంగన్వాడి టీచర్ సుగుణ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సృజన ఆశావర్కర్ శ్యామల అంగన్వాడి కార్యకర్త కే సుగుణ పిల్లల తల్లులు గర్భవతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాచారంలో ఘనంగా మాస శివరాత్రి ప్రత్యేక పూజలు









- నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ బోర్డ్ డైరెక్టర్ ను సత్కరించిన డాక్టర్ వంగపల్లి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సమీప కాచారం కైలాసపురం లోని శ్రీ రేణుక వాసవి బసవలింగేశ్వర దేవాలయములో మాస శివరాత్రి మంగళవారం సందర్భంగా వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలతో పరమశివునికి అన్న పూజ మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. రఘునాథపురం వాస్తవ్యులు బిజ్జాల విశ్వనాథం నిర్మలదంపతులు అమ్మవారికి సారే చీరే ఒడి బియ్యం సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ బోర్డు డైరెక్టర్ సామ శ్రీధర్ ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. పూజా కార్యక్రమాలు అనంతరం హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రజలకు అభయ హస్తం అందిస్తూ భక్తుల కోరికలు నెరవేరుస్తున్న అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సామాన్య మానవులుగా ఈ దేవాలయాన్ని సందర్శించుకుని ఎంతో గొప్ప మహనీయులుగా ఎదిగిన ఎంతోమంది ఉన్నారని వారిలో మీరు కూడా ఒకరు కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ వాస్తవ్యులు బి నాగరాజు పద్మావతి , బి శ్యాంసుందర్ సుకన్య , గంగిశెట్టి నరహరి అంజూర , బచ్చన్నపేట వాస్తవ్యులు బిజ్జాల వీరేశం భారతమ్మ దంపతులు , నాగులూరి అశోక్ సుజాత,కాపర్తి ప్రభాకర్ సునీత దంపతులు , మంచన అరుణా శర్మ , వరలక్ష్మి , సుబ్బు శర్మ , వీణ , జహీరాబాద్ వాణి రేణుక,విజయకుమార్ , రాధిక , ఉదయగిరి సుజాత , శ్రీనివాస్, భువనగిరి గాజుల చంద్రమౌళి సుమలత, వరంగల్ వాస్తవ్యులు సలేంద్ర భారతమ్మ , పి జనార్దన్ మాధవి గీతాంజలి స్కూల్ మిర్యాలగూడ ప్రిన్సిపల్ సుజాత శ్రీనివాస్ రెడ్డి దంపతులు,చింతల్ గోపికృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్,మార్చి17 నీలగిరి వార్త

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా వర్కర్ల కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

- భారీ కేట్లను పక్కకు జరిపి గేటు వద్ద ఆందోళన నిర్వహించిన ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు
- పోలీసుల దాడిలో గాయపడ్డ ఆశా వర్కర్లు
- సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**


ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ధర్నాకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు భారీ కేట్లను తోసేసి కలెక్టరేట్ గేటు ముందుకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పలువురు ఆశా వర్కర్లకు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే. చంద్రశేఖర్, ముదం అరుణ్ లు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుదామని వెళితే పోలీసుల అత్యుత్సాహం వల్ల ఉద్రిక్తత కి దారితీసిందని పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ నరేష్ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ దౌర్జన్యం చేశాడని మహిళలను చూడకుండా చేతులు పట్టుకొని లాగేస్తూ తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 48 గంటలుగా ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు నిరసన తెలిపిన కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు మరవడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లెప్రసీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల చలో హైదరాబాద్ కీ పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నరసింహులు, సత్యం, మోహన్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిర, రాజశ్రీ నాయకులు



మమత, లావణ్య, గీత, లలిత, ఎల్లారెడ్డి మంజుల, అనిత, ప్రమీల, వనిత, భాగ్యలక్ష్మి, లత, సుధారాణి, పద్మ, గంగమణి, మణెమ్మ, యశోద, పుష్ప, నాగమణి, కామేశ్వరి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలనికి చెందిన బండి దయాకర్ తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు రంజాన్ ఇఫ్తార్ విందు మరియు ఉగాది ఉత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిందూ ముస్లిం సోదరులకు పోలీసు వారి విన్నపం ఏమనగా రానున్న రంజాన్ మరియు ఉగాది పండగల సందర్భంగా తేదీ 18.3. 2026 రోజున సాయంత్రం ఐదు గంటలకు కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ముస్లిం సోదరులకు కామారెడ్డి పోలీసు వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది, అదేవిధంగా తేదీ 19.3.2026 రోజున ఉదయం 10 గంటలకు కామారెడ్డి పోలీస్ స్టేషన్లో హిందూ సోదరులకు ఉగాది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. దీనికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మరియు కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి హాజరవుతున్నారు. కావున ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు మరియు ఉగాది సంబరాల కొరకు హిందూ సోదరులు అందరూ హాజరై యొక్క కార్యక్రమాలను హాజరు చేయవలసిందిగా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నరహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉగాది పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహణ

- శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉగాది పండుగ సమీపిస్తున్న సందర్భంగా కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో తేదీ: 17-03-2026 మధ్యాహ్నం ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో కామారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి, సబ్ ఇన్స్పెక్టర్లు, హిందూ మత పెద్దలు, వివిధ వర్గాల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగాది పండుగను శాంతియుతంగా, ఆనందోత్సాహాలతో మరియు సౌహార్ద వాతావరణంలో నిర్వహించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. పండుగ సమయంలో ఎటువంటి వివాదాలు, గొడవలు లేకుండా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా, కామారెడ్డి వారాంతపు మార్కెట్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే యెడ్ల బండ్ల కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించబడింది. ఈ కార్యక్రమాన్ని క్రమబద్ధంగా, శాంతి యుతంగా నిర్వహించుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. ఎడ్ల బండ్లను సీరియల్ పద్ధతిలో నిలపాలని, ఎటువంటి గందరగోళం లేకుండా కార్యక్రమం జరగాలని తెలిపారు. ఎడ్ల బండి యజమానులు తమ యెడ్లను అదుపులో ఉంచుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యెడ్లకు ఎలాంటి మత్తు పదార్థాలు (మందులు) ఇవ్వకూడదని స్పష్టంగా హెచ్చరించారు. పోలీస్ శాఖ తరపున పండుగ మరియు కార్యక్రమం సమయంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఏఎస్పీ




కామారెడ్డి వారాంతపు మార్కెట్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

- వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్ రవి కిషోర్ కుమారుడి వివాహ వేడుక కరీంనగర్ వసుధ ఫంక్షన్ హాల్లో జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మాడిశెట్టి కృపాల్ ఇతర ప్రముఖులు ఉన్నారు.



# బీజేపీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ

ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం పూర్తయితున్న వేములవాడ రూరల్ ప్రాంతంలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్నట్టుగానే తయారయింది అన్నారు. మూల వాగులో యదేచ్ఛగా జెసిబి లతో ఇసుకను తరలిస్తూ ఉంటే భూగర్భ జలాలు అడుగంటి బావులుఎండిపోతున్నాయని సమయానికి నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే ఇసుక తీయడాన్ని నిలిపివేయాలని అదేవిధంగా మూల వాగులో ఏలాంటి ప్రణాళిక లేకుండా నిర్మించిన చెక్ డ్యాముల వల్ల గతంలో జరిగిన నష్టం మనందరికీ తెలిసిందే. అనాలోచితంగా కట్టిన కాంట్రాక్టర్ పై అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారుఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు 66 అబద్ధాలు చెబుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను తమ మోసాలతో ఆగమాగం చేస్తుందన్నారు రైతుకు రాని భరోసా కలగానే మిగిలిన తులం బంగారం నిరుద్యోగులకు ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు వంటి హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చ లేదన్నారు. ఇచ్చిన అరాకోర ఇండ్లను కేవలం తమ కార్యకర్తలకి ఇచ్చి నిరుపేదలను ఆగమాగం చేస్తున్నారని. ఇకనైనా ఇచ్చిన హామీలను పక్షపాతం లేకుండా నిరుపేదల అందరికీ సమానంగా అందాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్



జంకే మధు ఎదురుగట్ల సర్పంచ్ సంధ్య తిరుపతి నమిలిగుండపల్లీ ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు తోట శేఖర్ తుం రమేష్ నేదురి లక్ష్మణ్ పెద్దపల్లి మనోజ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శిలు వనపర్తి పరశు రాములు ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్యా కార్యదర్శిలు గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి పంచేరుపుల మహేష్ అది జలంధర్ నాయకులు సామోజీ గౌతమ్ చింతకుంట గౌతమ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాంపల్లి 5వ వార్డులో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టికాల కార్యక్రమం

- ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ వాసాల లావణ్య డాక్టర్ శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ నాంపల్లి 5వ వార్డులో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టికాల కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు పాడి రైతులు యొక్క పశువుకి గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాదికారులు డా. అబిలాష్, డాక్టర్ దీప్తి రెడ్డి పశువైద్య సిబ్బంది వెంకట్ రెడ్డి రాజేందర్ గోపాలమిత్ర సూపర్వైజర్ రాంరెడ్డి మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాందాస్ అగర్వాల్ జయంతి సందర్భంగా వైశ్య ఏక్తా దివాస్

- వైశ్య సమాజానికి రాందాస్ అగర్వాల్ సేవలు ఎనలేనివి
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



వైశ్య రత్న,గొప్ప సామాజిక సేవకులు, ఆర్యవైశ్యుల ఐక్యత కోసం జీవితాంతం కృషి చేసిన శ్రీ రాందాస్ అగర్వాల్ జయంతి సందర్భంగా 10 దేశాల్లో నిర్వహిస్తున్న వైశ్య ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకతాటి పైకి తీసుకు రావడం కోసం శ్రీ రాందాస్ అగర్వాల్ జీవితాంతం కృషి చేయడం జరిగిందని వారి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆర్యవైశ్యులు రాజకీయంగా సామాజికంగా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులందరినీ ఏకం చేయడం కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి వైశ్య సమాజాభివృద్ధికి ఎంతగానో పాటుపడడం జరిగిందని,వారి జయంతి సందర్భంగా గోశాలలో గోవులకు పశుగ్రాసాన్ని, దానాను అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్స వెంకన్న, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ ఎల్లంకి సుదర్శన్ సభ్యులు మందుల రామచంద్రం,నిర్వాహకులు బచ్చు విజయ్ లు పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**


తాళ్లపూడి వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం లోని తాడిపూడి, పోచవరం గ్రామాల్లో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇటీవల ప్రభుత్వం రైతు ఖాతాలోకి జమ చేసిన ఆర్థిక సహాయం అందిందా లేదా, అన్న విషయాన్ని రైతు సమస్యలనుఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు కలిసి ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. రైతులకు రైతన్న మీకోసం కరపత్రాన్నిఅందజేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించాలని వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రైతులు స్వాధినియోగంచేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలిపి ప్రతి ఏటా రైతుకు రు 20 వేలు అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ పథకం ద్వారా అందజేస్తున్నామని తెలియజేశారు వ్యవసాయ శాఖ ద్వారా రైతన్నా - మీకోసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమం దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుకు సిద్దా దుర్గాప్రసాద్, సినీయర్ నాయకులు నామన పరమేష్, నామా శ్రీరాములు తాడిపూడి నాయకులు, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, చెన్నా సత్యనారాయణ, మండల బిజెపి అధ్యక్షులుఇందుగుల రామకృష్ణ, గొంతి రమేష్ నామా రంగనాయకులు, తిరుమల శెట్టి కృష్ణ, కొటారు వెంకట్రావు, చలపాటి ప్రకాష్, అనపర్తి ప్రసాద్, కూచిపూడి గణపతి, ఆటపాకల శేఖర్, సిద్ధన రాధాకృష్ణ, అన్నమరెడ్డి రమణ, నామా నరేంద్ర, , మరియు అగ్రికల్చర్ అధికారులు ఏ.డి శ్రీనివాస్, హార్టీ కల్చర్ అధికారి శ్రీనివాస్, తాళ్లపూడి ఏ.ఓ రుచిత, బిషప్ గెడ్డం విలియమ్స్ మనస్సే బాబు కూటమి నాయకులుపాల్గొన్నారు.



# జవాన్ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి జవాన్ భార్య బూల దుర్గ డిమాండ్

**ముమ్మిడివరం: మార్చి 17 నీలగిరి వార్తా ప్రతినిధి**

ముమ్మిడివరం నగర పంచాయతీ 3వ వార్డు నివాసి బూల వెంకట సుబ్బారావు (బి.ఎస్.ఫ్) భార్య బూల దుర్గ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేస్తున్న నేలపాటి పాపమ్మ ఆమె మనవడు వడ్డీ దుర్గా రావుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ముమ్మిడివరం మండల తహశిల్దార్ కి మంగళవారం పిర్యాదు చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి పల్లిపాలెం గ్రామంలో 3వార్డు లో సర్వే నెంబర్ 876/1 గల తన ఇంటి స్థలము ప్రక్కనే ఉన్న నేలపాటి పాపమ్మ ఆమె మనవడు వడ్డీ దుర్గారావు వీరు ఇద్దరు తన స్థలమును అక్రమించుకుని ఇంటి నిర్మాణం చేస్తున్నారన్నారు. తన భర్త బూల వెంకట సుబ్బారావు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఇండియన్ బోర్డల్లో పని చేస్తున్నారన్నారు. తన కుటుంబాన్ని వేధింపులకి గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాన్ని ఆపాలని జవాన్ భార్య దుర్గ కోరారు. జవాన్ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ముమ్మిడివరం మండలం కార్యదర్శి సకిలే సూర్యనారాయణ అన్నారు.



# ఎంపీపీ కార్యాలయంలో ఎంపిటిసి , వార్డు సభ్యుల ఒక రోజు శిక్షణ కార్యక్రమం

**కపిలేశ్వరపురం మార్చి17 నీలగిరి వార్తా ప్రతినిధి**

మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల ఎంపీపీ కార్యాలయంలో ఎంపిటిసి, వార్డు సభ్యులు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఎంపిడిఓ బానూజీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ ఒక రోజు శిక్షణ కార్యక్రమం లో తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, సేకరించిన చెత్త ను సంపద సృష్టి కేంద్రాని కి తరలించిన తర్వాత సేంద్రీయ ఎరువులు తయారు ద్వారా ఆదాయం పొందవచ్చు అని కార్యదర్శి రాయుడు మోహన్ రావు వివరించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా దోమలు నిర్మూలించి,డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు అరికట్టవచ్చు అని పేర్కొన్నారు. అలాగే పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గ్రామం, ఆరోగ్యకర మయిన గ్రామం, పిల్లలు స్నేహపూర్వక గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామం, పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం, స్వయం సమృద్ధి తో మౌలిక సదుపాయాలు గ్రామం, సామాజిక న్యాయం, మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహ పూర్వక గ్రామం అనే తొమ్మిది అంశాలు పై శిక్షణ కల్పించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ తెర పై పవర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఎంపీపీ జుత్తుక వెంకటలక్ష్మి, పరిపాలన అధికారి రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ ఎమ్ పి డి ఓ బి . వర ప్రసాద్ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, డిజిటల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.




# ముగిసిన కౌన్సిల్...నిండుగా కౌన్సిల్ హాల్






**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ప్రజలకు జవాబుదారీగా బాధ్యతలు నిర్వహించి సంతృప్తితో కౌన్సిల్ సభ్యులు వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ముగిసిన నైపద్యంలో మంగళవారం ఆఖరి కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండా లోని 15 అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. వీటిలో ప్రముఖంగా వీధిలైట్ల నిర్వహణ, సిల్ట్ తొలగింపు, జంగిల్ క్లీనింగ్ తదిర అంశాలు ఉన్నాయి. ఆఖరి సమావేశం కావడంతో సభ్యులు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో సభ్యులు, అధికారుల సహకారం మరువలేనిది అన్నారు. పార్టీలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పట్టణాభి వృద్ధికి పాటుపడటం ఆనందంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే పార్టీలు అని, ఎన్నికలు అనంతరం ఎవరైనా ప్రజాసేవకు అంకితమవ్వా లన్నారు. కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కలిసి కట్టుగా నడవడం అభినందనీయం అన్నారు. టీడీపీ ద్విసభ్య సబ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠ మణి రామకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర మాట్లాడుతూ పదవీకాలం పూర్తి అయినా పట్టణాభివృద్ధి పాలు పంచుకోవడం ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యత అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోవు పుష్కరాలను ఘనంగా నిర్వించుకుందామని పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ ఐదేళ్లు కాలంలో సహకారం అందించిన మున్సిపల్ ఉద్యోగులకు కౌన్సిలర్ కు నాయకులకు మీడియా ప్రతినిధులకు 23 వార్డుల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మున్సిపల్ చైర్ పర్సన్ అవకాశారావడానికి సహకరించిన మాజీమంత్రి తానేటి వనితకు తాను రాజకీయల కు రావడానికి కృషిచేసిన కోడూరు శివరాం వరప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు నాకు అండదండగా ఉండి ఎప్పుడూ నన్ను ప్రోత్సహించి నా భర్త భావన రాజేష్ ఎంతో సహకారం అందించారు. కొవ్వూరు పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని కూటమి పాలన వచ్చిన తర్వాత టిడిపిలో చేరానని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పట్టణ అభివృద్ధికి ఎంతో సహకరించారని ఈ ఐదేళ్లలో కొవ్వూరు పట్టణం అభివృద్ధి పథంలో నడపమని ప్రతి సమస్య పరిష్కరించామని ఆమె తెలియజేశారు. అనంతరం సభ్యులు ఐదేళ్ల పాలనకు గుర్తుగా చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. తోటి సబ్యులు, అధికారులతో కలిసి గ్రూప్ ఫోటో దిగి సహా పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరుజనసేన ఇన్చార్జ్ టీవీ రామారావు కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా జొన్న బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు






**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామానికి చెందిన కొవ్వూరు మండల తెలుగు యువత నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ పుట్టినరోజు మంగళవారం కొవ్వూరు, ఐపంగిడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి జొన్న బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐ పంగిడి గ్రామ కూటమి నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాలకృష్ణకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు అనంతరం ఐపంగిడి హై స్కూల్ విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ తాళ్లపూడి మండల టిడిపి నాయకులు సిద్దా దుర్గాప్రసాద్ ఏఎంసీ డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ పెరుగు సాంబశివ సిద్ధ గాని రాంబాబు వీరమల్ల సూర్యం చిన్నమర్తి వెంకన్న సిరిబొమ్మల శివ ఆత్కూరి నాగేంద్ర కొనకళ్ళ రాజేష్ శాలి గణేష్ కంచుమర్తి బాల శంకర్రావు (పంతులు) కందు బోయిన నాగబాబు హరిబాబు కస్తే మంగరాజు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమాలు ఆపండి, మద్యం అధిక ధరలు నియంత్రించండి



**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి నియోజకవర్గ కేంద్రం కొవ్వూరు లోను, కొవ్వూరు రూరల్ , తాళ్లపూడి మండలాల్లో నిర్వహిస్తున్న ఇసుక రీచ్ లలో జరిగే అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా మైనింగ్, ఇరిగేషన్ అధికారులకు, అలాగే మద్యం బాటిల్స్ పై 20 రూపాయలు అధికంగా, బెల్ట్ షాపుల వద్ద 50 రూపాయలు అధికంగా విక్రయిస్తు న్నారని వీటిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ జిల్లా ఎక్సయిజ్ అధికారులకు తాళ్లపూడి, వేగేశ్వరపురం, ప్రక్కిలంక గ్రామస్థులు ఫిర్యాదులు చేశారు. ఒకే సారి అటు ఇసుక, ఇటు మద్యం పై ఫిర్యాదులు చేసిన సంఘటన అధికారుల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ ఒక్కసారిగా గందర గోళాన్ని సృష్టించింది. తాళ్లపూడి లో జరిగిన కొన్ని సంఘటనలు టీడీపీ లో గల వర్గ విభేదాలు వెల్లడి కాగా, ఈ పిర్యాదులతో మరో సారి వర్గ విబేధాలు బయటపడ్డాయి. ఇసుక వ్యాపారం, మద్యం వ్యాపారం చేసేది మొత్తం టీడీపీ లోని వర్గాల వారే. ఎన్డీయే కూటమి లోని బిజెపి, జనసేన, ప్రతిపక్షం వై.సిపి నిశ్శబ్దం గానే ఉన్నాయి. టీడీపీ లోని వర్గాలే వైరానికి ఆజ్యం పోస్తున్నాయని పార్టీ లోని సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తాళ్లపూడి మండలం లోనే పుట్టిన ముసలం!?గత కొంత కాలంగా తాళ్లపూడి లో వర్గ విబేధాలు అనేక సంఘటనల్లో బయటపడ్డాయి. తాజాగా మరో సారి నేడు వీధి కెక్కాయి. వేగేశ్వరపురం లో ఎత్తి పోతల పదకం అధ్యక్ష పదవి, కోడి పందాలు విషయాల్లో కైగాల బ్రదర్స్ మధ్య వివాదం ఏర్పడింది. ఆపై స్థానికంగా ఉన్న ఇసుక రీచ్ లో జనసేన నాయకులు ఎంపిటిసి హరిబాబు, తైలం బాబ్జి ల ఫిర్యాదులు తో విభేదాలు, వివాదం ముదిరింది. వేగేశ్వరపురం తన రీచ్ పై ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యం లో కైగాల శ్రీను రాత్రి సమయం లో తానే మండలం లోని మిగతా రీచ్ లలో జరిగే అక్రమాలు ను అడ్డుకుంటానని పర్యవేక్షించటం, మిగతా మూడు రీచ్ల నిర్వాహకులు కైగాల రాంబాబు, నామన పరమేశ్వరరావు, కొప్పాక కోటీనిస్ లు నాయకుల పర్యవేక్షణ ను విభేదించారు. ఈ నేపథ్యం లోనే జిల్లా అధికారులు వద్దకు గ్రామస్థులు నేరుగా ఫిర్యాదులు చేశారు. 43, 49 నిబంధనలకు విరుద్ధంగా అటు కొవ్వూరు నుండి ఇటు తాళ్లపూడి మండలం తాడిపూడి వరకు గల రీచ్ లలో జరిగే అక్రమాలు అడ్డు కోవాలంటూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీనితో తాళ్లపూడి వివాదం కాస్తా కొవ్వూరుకు పాకింది. ఇసుక మీదే జరిగిన వివాదం తో పాటు గుండుబోగుల ప్రసాద్ అనే తెదేపా వ్యక్తి మద్యం షాపుల్లో 20 రూపాయలు అధికంగా అమ్ము తున్నారని, ఫోన్ పే చేసిన ఆధారాల్ని చూపి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదం పార్టీ అగ్ర నాయకులకు, జిల్లా అధికారులకు తల నొప్పి గా మారింది. తెదేపా ఇసుకాసురుల పై ఎమ్మెల్యే ఆగ్రహంఈ ఫిర్యాదులు తో గుప్పుమన్న విభేదాలు పై కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు వద్ద మీడియా ప్రస్తావించగా, ఇసుక రీచ్ నిర్వాహకులు చర్యల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తుల మధ్య విభేదాలు తో టీడీపీ పార్టీ ని వీధిన పడేస్తున్నారని, ఇద్దరి మధ్య ఏర్పడ్డ విభేదాలు కూర్చిన చర్చించుకోవాలని, ఇలా వీధిన పడటం సరైన పద్ధతి కాదని నిష్కర్షగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక ఎమ్మెల్యే వద్ధో, ఓ నాయకుని వద్దో సరి చేసుకోకుండా వీధిన పడితే ఇసుక రీచ్ లు మూత పడతాయని, ప్రస్తుతం ఇసుక రీచ్ లు నష్టాల్లో ఉన్నాయన్న సంగతి ని కూడా ప్రస్తావించారు. జిల్లా స్థాయి కి చేరిన ఫిర్యాదులు తో ఈ వివాదం ఎలా దారి తీస్తుందో నని టీడీపీ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. తాళ్లపూడి మండలం లో మద్యం, ఇసుక రెండు వ్యాపారాలు కూడ తెదేపా వర్గాలకు చెందినివే కావడం గమనార్హం.




# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా శరవేగంగా సాగుతున్న షూటింగ్

ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు.ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.




## విడుదలకు ముందే దురంధర్ కలెక్షన్లు ప్రీరిలీజ్ కోసం 130 కోట్లు రాబట్టినట్లు ప్రచారం

బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది. ప్రివ్యూల ద్వారా రూ.40.54 కోట్లు, మొదటిరోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.29 కోట్లు వచ్చాయని సినీ వర్గాలు వెల్లడించాయి. వీటితో పాటు ఓవర్సీస్‌లో సుమారు రూ.60 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని సమాచారం. దీంతో మొత్తంగా ఈ సినిమా విడుదలకు రెండు రోజుల ముందే రూ.130 కోట్లు తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా 15,000 థియేటర్‌లలో ఈ సినిమాను ప్రదర్శించ నున్నారు. ఇప్పటివరకూ 4.7లక్షల టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఇది విడుదలవుతోంది. దాదాపు 3 గంటల 55 నిమిషాల నిడివి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నిడివి, సెన్సార్‌పై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆసక్తికరంగా విశ్వనాథ్ అండ్ సన్స్ టీజర్

నువ్వు ఒక్క చిటికేస్తే నీ వయసు అబ్బాయిలు చాలా మంది ఇలా వచ్చి పడిపోతారని సూర్య చెప్పడం.. కావాలంటే ఇంకో నాలుగు చిటికెలేస్తా. నువ్వు పడు చాలు' అంటూ మమిత క్యూట్‌గా బదులివ్వడం విశ్వనాథ్ అండ్ సన్స్' మూవీ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు ఇదే ట్రెండ్ అవుతోంది. మనం గొప్ప అనుకున్న ప్రతిసారీ మనకన్నా గొప్పోడు ఒకడుంటాడని దేవుడు గుర్తు చేస్తాడు అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి రానున్న తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. మమితా బైజు కథానాయిక. ఈ చిత్రం జులైలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. 'సంజయ్ విశ్వనాథ్ గతంలో ఎన్నో పిస్టల్ కాంపిటేషన్స్‌లో గెలిచారు. కానీ, ఇప్పుడు వేరు. కంటి చూపుకి 20ల్లో ఉన్న ఫిట్‌నెస్ 40 దాటాక ఉండదు' అనే డైలాగ్‌తో సూర్య పాత్రను పరిచయం చేస్తూ టీజర్ సాగిన తీరు ఆద్యంతం అలరించింది. దీంట్లో మ్యాడీగా మమితా బైజు చేసిన సందడి ఆకట్టుకుంది. ఆమె వయసులో తనకంటే 20ఏళ్ళ పెద్దవాడైన హీరోపై మనసు పారేసుకోవడం.. ఈ ఇద్దరి మధ్య సాగే విభిన్నమైన ప్రేమకథ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు ఈ ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. ఆఖర్లో '.







## వివాదంలో సర్కే చునర్ తేరీ సాంగ్

కన్నడ నటుడు ధ్రువ సర్జా కథానాయకుడిగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'ఐఅ: ది డెవిల్' భారీ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని 'సర్కే చునర్ తేరి సర్కే' అనే స్పెషల్ సాంగ్ అశ్లీలంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పాటపై నిషేధం విధించాలని కోరుతూ ముంబైకి చెందిన ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌తో పాటు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అత్యంత అశ్లీలంగా, అసభ్యకరంగా ఉన్నాయని, ముఖ్యంగా మైనర్లకు హాని కలిగించే విధంగా ఉన్నాయని జిందాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. యూట్యూబ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విచ్చలవిడిగా ప్రచారంలో ఉన్న ఈ పాట, పబ్లిక్ డెన్సీని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ పాటలో ఉపయోగించిన పదజాలం మరియు నృత్య రీతులు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఇది సమాజంలో అసభ్యతను ప్రోత్సహిస్తుందని జిందాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాటకు సాహిత్యం రాసిన రాకీబ్ ఆలం, దర్శకుడు ప్రేమ్, సంగీత దర్శకుడు అర్జున్ జన్య మరియు గాయని మంగ్లీ వంటి వారిని కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించాడు. ఇప్పటికే ఈ అంశంపై ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్‌లో కూడా విడిగా క్రిమినల్ ఫిర్యాదు నమోదైందని, పిల్లల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ పాటను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.




## వ్యక్తిగత జీవితీలపై కెమెరాల కన్ను,ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యంవిజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ

విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు.